ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

11.6.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 13 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Siddipet Circulated to : Telangana




# ఢిల్లీలోనే సీఎం

## మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు
## కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ

### కేసీ వేణుగోపాల్, ఖర్గేతో సీఎం మంతనాలు
### పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రు లకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రె స్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.





**హైదరాబాద్, జూన్ 10:** మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్‌రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు.

మిగతా 2 లో



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

- మరోమారు కేసీఆర్ తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో హాజరయ్యేలా ప్లాన్

03



## హరీష్‌రావుకు ఊరట

- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

03

తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.



## ఆషాఢ బోనాలకు 20 కోట్లు

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖ

02



## సదరం సర్టిఫికెట్ల జారీకి వైద్య పరీక్షలు

- 38 దవాఖానల్లో టెస్టులు
- ఒక్కో ఆస్పత్రికి 10 లక్షలు విడుదల
- మంత్రి ధనసరి అనసూయ

02

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై అప్పుడే రాజకీయాలు



02

- సొంత కులం వారికే టికెట్ వచ్చేలా యత్నాలు
- మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

## బయోసైన్స్, ఏఐతో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, జూన్ 10:** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ– శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నా రు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణ కు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాల కు కనిపించడం లేదా అని ప్రశ్నిం చారు. ప్రభుత్వం కొత్త పరిశ్రమల కు మెరుగైన అవకాశాలు కల్పి స్తోందని, ప్రభుత్వ ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి అన్నారు.

మిగతా 2 లో

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా



**హైదరాబాద్, జూన్10 :** తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఆమె రోడ్డుపై బైఠాయిం చడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కవితను అరెస్ట్ చేశారు.

మిగతా 3 లో

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్



03

- ఈ మేరకు తోణమే డిపిర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



03

## 14న గద్దర్ అవార్డుల వేడుక

ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక
ఇటీవల విజేతల జాబితా ప్రకటన

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ రెడ్డి మకాం

మొదటి పేజీ తరువాయి

కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు



మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## హైకోర్టులో హరీష్‌రావుకు ఊరట

### ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు



**హైదరాబాద్, జూన్ 10:** తెలంగాణ హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరించారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

**హైదరాబాద్, జూన్10 :** విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. జీహెచ్ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

## జూలైలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జూన్ 10:** వచ్చే జూలై మొదటివారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించ నున్నట్లు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14లోపు ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పక్రియ పూర్తి చేస్తామన్నారు. అనుమతి లేకుండా కొందరు విద్యాసంస్థలు నడుపుతున్నారు.. వాటిలో విద్యార్థులు చేరుతున్నారు. నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్స్ఎల్ టె-క్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇం-టె-ల్లిపాత్ సంస్థలకు నోటీసులిచ్చాం. వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చాం. డీమ్డ్ వర్సిటీతో ఒప్పందం చేసుకున్నట్టు- విద్యాసంస్థలు చెబుతున్నాయి. ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉంది. బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. బీ కేటగిరి సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశాం. సిలబస్ మార్పుపై కసరత్తు చేస్తున్నాం. కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు- చేస్తాం. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించాం అని బాలకిష్టారెడ్డి తెలిపారు.

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు

### అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖ




**హైదరాబాద్, జూన్ 10:** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ-, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

- మరోమారు కేసీఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు



**గజ్వేల్, జూన్ 10:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.



## సదరం సర్టిఫికెట్ల జారీకి అంగవైకల్య పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 10:** రాష్ట్ర వ్యాప్తంగా 38 ఆసుపత్రుల్లో సదరం సర్టిఫికెట్ల జారీ కోసం అంగవైకల్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇందుకోసం ఒక్కో ఆసుపత్రికి రూ.10 లక్షల చొప్పున మొత్తం 3.8 కోట్లను విడుదల చేశామని తెలిపారు. సదరం సర్టిఫికెట్ల జారీలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన కారణంగా అర్హులు చాలామంది నష్టపోయారని తెలిపారు. బేగంపేటలోని టూరిజం ఎ÷-లాజాలో సదరం ధ్రువీకరణ పత్రాల కోసం వైకల్య గుర్తింపుపై డాక్టర్లకు మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ సీతక్క గత అనుభవాల దృష్టిలో దివ్యాంగుల్లో వైకల్యాన్ని గుర్తించేందుకు డాక్టర్లకు రాష్ట్ర చరిత్రలో మొదటి సారి వర్క్ షాపును నిర్వహిస్తున్నామని అన్నారు. ఎలాంటి వైకల్యం ఉంది, ఎంత శాతం మేర వైకల్యం ఉందనే అంశాన్ని డాక్టర్లు పక్కాగా గుర్తించి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని సూచించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ ఇవ్వకపోతే వారికి తీవ్ర అన్యాయం చేసినట్టు- అవుతుందని అన్నారు. ఈ సదరం సర్టిఫికెట్ల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. చేయూత పెన్షన్, ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, స్వయం ఉపాధి పథకాలకు సదరం సర్టిఫికెట్ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని వివరించారు. అందుకే డాక్టర్లు మానవతను జోడించి వైకల్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. దివ్యాంగులకు ఆత్మగౌరవం దక్కాలంటే డాక్టర్లు పక్కాగా పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్, సదరం డైరెక్టర్ సాయి కిషోర్, న్యూ ఢిల్లీ ఎయిమ్స్, గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లోని పలు విభాగాధిపతులు, స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు అనుకూలం

మొదటి పేజీ తరువాయి

షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది. 13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100



కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

## కటకటాల్లోకి దొంగ ప్రేమికులు

### జల్సాల కోసం చోరీలు

### జంటను అరెస్ట్ చేసిన పోలీసులు

**మెదక్, జూన్ 10:** కొందరు జల్సాలకు దొంగతనాలను ఎంచుకుంటున్నారు. చైన్ స్నాచింగ్స్, ఇళ్లలో చోరీలు చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. తాజాగా ఓ విచిత్ర దొంగల బండారం బయటపడింది. సహజీవనం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ ప్రేమికులు దొరికి పోయారు. ఈజీ మనీకి అలవాటు- పడి దొంగతనాలను వృత్తిగా ఎంచుకుని చోరీలు చేస్తున్నారు. ఈ ఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. బెట్టింగ్ లకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న వీరిని మెదక్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. పెంట(30), వరలక్ష్మి(30) సహజీవనం చేస్తూ దొంగతనాలు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బయట తిరగడానికి కామారెడ్డి జిల్లాలో పల్సర్ బైక్ చోరీ చేసింది ఈ జంట. ఈ నెల 7న గజ్వేల్ బస్టాండ్ లో ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసి మాయమాటలు చెప్పి బైక్ పై ఎక్కించుకున్నారు ప్రియుడు, ప్రియురాలు. తర్వాత పరికిబండ వద్ద మహిళకు మద్యం తాగించి మత్తులో దించి ఒంటిపై నగలు ఎత్తుకెళ్లారు. ఈ క్రమంలో దండుపల్లి వద్ద పోలీసుల వాహన తనిఖీల్లో దొంగ ప్రేమికులు పట్టుబడ్డారు. నిందితుల నుంచి 1.25 తులాల బంగారం, 50 తులాల వెండి, పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
బుధవారం 11 జూన్ 2025 హైదరాబాద్


# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్వి మెరుపు ధర్నా



హైదరాబాద్,జూన్10: తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని బస్ భవన్ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు



# బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు



హైదరాబాద్, జూన్ 10: సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్టిసి సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడిపై ప్రతి నెల రూ. 200 వందల నుంచి రూ. 300 భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిసి బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టిసి బస్సుల్లో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టిసిపై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారంమోపుతూ చార్జీలు పెంచిందని అన్నారు. చార్జీల పెంపుపై ప్రభుత్వం, ఆర్టిసి సంస్థ పునరాలోచించాలని, పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టిసిలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు, మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానికులకే ఉద్యోగాలు

## ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు

## ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క



హైదరాబాద్, జూన్ 10: ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కేలాగా జిఓ నెం. 3ను పునరుద్ధరించాలన్న పక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరిజల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంఎల్ఎల అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంట్టామని హామినిచ్చారు.గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ- సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. అంతకు ముందు మంత్రి సీతక్క సంక్షేమ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ కెఫటేరియాను ప్రారంభించి, -ట్రైబల్ దేవాలయాలను దర్శించుకున్నారు.



# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

## ఈ మేరకు తోణమే డిపిర్ సిద్ధం చేయాలి

## మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు

హైదరాబాద్, జూన్ 10: హైదరాబాద్ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయపడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్లో ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని భట్టి విక్రమార్క సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్కు గతంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై అప్పుడే రాజకీయాలు

## సొంత కులం వారికే టికెట్ వచ్చేలా యత్నాలు

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్




హైదరాబాద్, జూన్ 10: గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు. ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

# 14న గద్దర్ అవార్డుల వేడుక

## ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక

హైదరాబాద్, జూన్ 10: జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోనుండడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రకటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్లోని హైటె-క్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

# అంబేద్కర్ను అవమానించిన అమిత్ షా: పిసిసి చీఫ్



హైదరాబాద్, జూన్ 10: పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్నగర్లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్చిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు- వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

# విద్యార్థి చిత్రహింసలపై విమర్శలు

## చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌లో ప్రవేశం లేదు

### చట్టబద్ధ ప్రయాణికులకు స్వాగతం ఉంటుందని వివరణ

**న్యూఢిల్లీ, జూన్ 10:** భారతీయ విద్యార్థి పట్ల అమెరికా అధికారులు ప్రవర్తించిన తీరు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్న వేళ అమెరికన్ ఎంబసీ దీనిపై వివరణ ఇచ్చుకుంది. న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం దిగిన అతడ్ని సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. తలను నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. ఇదుకు సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది. ఈ ఘటనను భారతీయులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో భారత్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుందని పేర్కొంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి తమ దేశంలోకి ప్రవేశించే హక్కు లేదని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. 'మా దేశంలోకి వచ్చే చట్టబద్ధమైన ప్రయాణికులను అమెరికా స్వాగతిస్తూనే ఉంటుంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి యూఎస్‌ను సందర్శించే హక్కు లేదు. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, యూఎస్ చట్టాలను ఉల్లంఘించడాన్ని మేము సహించము. వారిని మా దేశంలోకి అనుమతించబోము' అని భారత్‌లోని యూఎస్ ఎంబసీ తన ట్వీట్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి స్వదేశాలకు పంపుతున్నారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఓ విద్యార్థి న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో దిగగానే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నేలపై పడుకోబెట్టి, చేతులకు బేడీలు వేశారు. వీసా రద్దయిందని, చట్ట వ్యతిరేకంగా అమెరికాలోకి ప్రవేశించావని చెప్తూ తిరిగి వెనక్కి పంపించారు. ఎయిర్‌పోర్ట్‌లో ఈ వీడియో తీసిన కునాల్ జైన్ అనే ప్రవాస భారతీయుడు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. సదరు విద్యార్థి మాట తీరు చూస్తుంటే హర్యానాకు చెందిన వ్యక్తిగా అనిపించాడని పేర్కొన్నాడు. కలలను సాకారం చేసుకోవడానికి వచ్చానని, ఎవరికీ హాని తలపెట్టేందుకు రాలేదని.. విద్యార్థి బోరున విలపిస్తున్నా పట్టించుకోకుండా నేరస్థుడి పట్ల వ్యవహరించినట్టు ప్రవర్తించారని చెప్పాడు. ప్రత్యక్ష సాక్షిగా ఈ దారుణంపై స్పందించలేని, నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశాడు.







# అక్షర సంకల్పానికి తూట్లు!

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్దతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. విద్యారంగం అన్నది ఏ రాష్ట్రానికైనా ప్రాధాన్యరంగం కావాలి. ఏకోపాధ్యా స్కూళ్లను మరింతగా మెరుగు పరచి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. దీంతో నిరుద్యోగ సమస్యా తీరవచ్చు. ఆర్థికంగా భారమైనా విద్యాయరంగానికి కేటాయింపులు పెంచి అనుత్పాదక రంగాలకు, ఉచితపథకాలకు కోతలు పెట్టాలి. అప్పుడే విద్యారంగం పటిష్టం కావడంతో పాటు..అక్షరాస్యతా ఉద్యమం ముందు సాగగలదు.



## రఘువంశీ హత్యకేసు సీన్ రీకన్‌స్ట్రక్షన్


### ఘటనా స్థలికి సోనమ్‌ను తీసుకెళ్లిన మేఘాలయ పోలీసులు

**షిల్లాంగ్, జూన్ 10:** మధ్యప్రదేశ్ వ్యక్తి రాజా రఘువంశీ హనిమూన్‌లో ఉండగా హత్యకు గురైన ఘటనలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షిల్లాంగ్‌లో హనీమూన్‌లో ఉండగా అతడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు కుట్ర పన్నిన మృతుడి భార్య సోనమ్‌ను షిల్లాంగ్ తరలించారు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసే క్రమంలో పోలీస్ బందోబస్తు మధ్య ఆమెను మేఘాల పోలీసులు తీసుకుని వెళ్లారు. ఆమె యూపీలో పోలీసులకు పట్టుబడింది. ఆమె ట్రాన్సిట్ రిమాండ్‌లో ఉంది. మరోవైపు, రఘువంశీని హత్య చేసిన సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహా, అతడి స్నేహితులను మేఘాలయ పోలీసులు విచారిస్తున్నారు. ఇక సోనమ్ తనకు ఎవరో మత్తుమందు ఇచ్చి యూపీకి తీసుకొచ్చారని విచారణలో తొలుత పేర్కొన్నట్టు- యూపీ అడిషనల్ జనరల్ అమితాబ్ యశ్ వెల్లడించారు. 'సోమవారం ఆమె ఘాజీపూర్‌లోని ధాబా వద్దకు చేరుకుంది. ఆ తరువాత తన కుటుంబానికి తాను ఎక్కడున్నదీ సమాచారం అందించింది. పోలీసులు తానున్న చోటకు వస్తారని తెలిసి ఇలా చేసింది. ఆమె కుటు-ంబసభ్యులు వెంటనే మధ్యప్రదేశ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు యూపీలో స్థానిక పోలీసులను అలర్ట్ చేశారు. దీంతో, వారు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తనకు ఎవరో డ్రగ్స్ ఇచ్చి అక్కడ వదిలిపెట్టారని ఆమె పేర్కొంది. ఆ తరువాత ఆమెను మెడికల్ చెకప్‌కు పంపించాము'సోనమ్‌కు పోలీసుల దర్యాప్తు తీరుతెన్నుల గురించి ఏమీ తెలియదు. బాధితురాలిగా నటించి తప్పించుకుందామని అనుకుంది. కానీ మేఘాలయ పోలీసుల అద్భుతంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసును వారే హ్యాండిల్ చేస్తున్నారు' అని యశ్ అన్నారు. రాజా హత్యలో అతడి భార్య సోనమ్ ప్రధాన సూత్రధారి అని మేఘాలయ పోలీసులు బలంగా విశ్వసిస్తున్నారు. ప్లాన్ ఆమెదే అని అనుమానిస్తున్నారు. భర్తను హత్య చేయించేందుకు కాంట్రాక్ట్ కిల్లర్‌లను రంగంలోకి దిపిందని చెబుతున్నారు. రాజాను నిందితులు హత్య చేసి ఓ లోయలో పడేశారు. దాదాపు రెండు వారాల తరువాత అతడి మృతదేహం పోలీసులకు లభించింది. అక్కడికి సమీపంలోనే రక్తపు మరకలు ఉన్న కొడవలిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలో ఇతర నిందితులతో కలిసి సోనమ్ ఉన్నట్టు సీసీటీ-వీల్లో కనిపించింది. మరోవైపు, రాజా హత్యకు కారణమైన వారిని మరణ శిక్ష విధించాలని మృతుడి కుటుంబం డిమాండ్ చేస్తోంది. నిందితులందరినీ మేఘాలయ పోలీసులు విచారిస్తున్నారు.

## పాక్ ఉగ్రవాద చర్యలను ఏ మాత్రం సహించం

### ఇలాగే కొనసాగితే పాక్‌లో చొచ్చుకు వెళ్లి దాడి చేస్తాం

### విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు హెచ్చరికలు





**బ్రసెల్స్, జూన్ 10:** ఉగ్రదాడులతో రెచ్చగొడితే పాక్‌స్థాన్ లోపలకు చొచ్చుకెళ్లి మరీ భారత్ దాడులు చేస్తుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ దాయాది దేశాన్ని మరోమారు హెచ్చరించారు. పహల్గాం వంటి పాశవిక ఉగ్రదాడులకు టెర్రరిస్టు సంస్థలు, వారి నేతలు పాల్పడితే దెబ్బకు దెబ్బ తీస్తామని స్పష్టం చేశారు. బహిరంగంగా పాక్ ఉగ్రవాదులకు శిక్షణను ఇస్తూ వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్నారని, దీనిని ఇకముందు సహించేది లేదన్నారు. పహల్గాం ఉగ్రదాడికి జవాబుగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన నెల రోజుల అనంతరం యూరప్‌లో జైశంకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు బహిరంగంగానే పాకిస్థాన్ శిక్షణ ఇస్తూ, వారిని ఇండియాపైకి ఉసిగొలుపుతోందని కేంద్రమంత్రి దుయ్యపట్టారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. భారత్‌పై దాడులకు ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా పాకిస్థాన్ మార్చుకుందని, ఇదే రెండు దేశాల మధ్య సమస్యలకు దారితీస్తోందని చెప్పారు. పాక్‌తో గత నెలలో యుద్ధం చెలరేగడానికి దారి తీసిన పరిస్థితులు ఇప్పటికీ అలాగే ఉన్నాయా? అనే ప్రశ్నకు జైశంకర్ బదులిచ్చారు. ఉగ్రవాదంతో ఉద్రిక్తతలు పెంచడానికే వాళ్లు కట్టుబడి ఉంటే ఆ పరిస్థితులు ఉన్నట్టేనని ఆయన సమాధానమిచ్చారు. యుద్ధం సందర్భంగా జరిగిన నష్టంపై కేంద్రమంత్రిని ప్రశ్నించగా.. సంబంధిత అధికారులు ఇందుకు సిద్ధంగా ఉన్నప్పుడు వెల్లడిస్తారని చెప్పారు. ఉగ్రవాదం అనేది ఏ రెండు దేశాలకో సంబంధించిన అంశంగా చూడరాదని, ప్రపంచ సమస్యగానే చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ సైతం పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాలకు ముందస్తు ఏర్పాట్లు



**హైదరాబాద్, జూన్ 10:** మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. తొలి బోనం గోల్కొండలోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు.

## సజావుగా మొహర్రం ఊరేగింపు

### ఏర్పాట్లపై సమీక్షలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 10:** జూలై మొదటి వారంలో జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు . మొహర్రం ఏర్పాట్లపై మంగళవారం డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీతో కలిసి వివిధ శాఖల అధికారులు, షియా మత పెద్దలతో మంత్రి పొన్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్, రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి సంబందిత అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు మొహర్రం రోజు ఏనుగు ఊరేగింపు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీకా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్ ఎంఎల్ఎలు మీర్ జుల్ఫెకర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, ఎంఎల్‌సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్, అమీర్ అలీ ఖాన్, బల్మూరి వెంకట్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ- ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ ఎండి అశోక్ రెడ్డి, మైనారిటీ- సంక్షేమ శాఖ కార్యదర్శి, వక్ఫ్ బోర్డు సిఈఓ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 11 జూన్ 2025 హైదరాబాద్


# ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

● డ్రైవర్స్ కి లైసెన్స్ లేని వారిని కఠినంగా శిక్షించాలి

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 10 :** విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కలిసి ఆర్టీవో గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, పిడిఎసు యూ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని వివిధ మండల కేంద్రంలో ప్రైవేటు స్కూలలో పిట్నెస్ లేని బస్సులను అలాగే లైసెన్స్ లేని డ్రైవర్స్ ను తొలగించాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విన్నవించడం జరిగింది. తమ పిల్లలు భవిష్యత్ లో బాగా చదవాలని తమ విద్యార్థులను ప్రైవేటు స్కూల్ లో వేలకు వేలు డబ్బులు డొనేషన్ చేసి చదివిస్తూ ఉంటే అక్కడ ఉన్న యాజమాన్యం వాళ్ళు మాత్రం లైసెన్స్ డ్రైవర్స్ కొనసాగిస్తూ వచ్చేరాని డ్రైవింగ్ చేస్తూ విద్యార్థులు చావుకు కారణం అవుతున్నారు కనుక మీరు ప్రైవేటు స్కూల్ కోసం దానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థి ఉద్యమ సంఘాలుగా డిమాండ్ చేయడం జరిగింది లేని యెడల ఉద్యమ కార్యాచరణకు సిద్ధం అవుతామన్నీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల సభ్యులు పాల్గొనారు.



# అన్ని వర్గాలకు క్యాబినెట్ లో చోటు- నీలం మధు ముదిరాజ్



**నేటి సాక్షి :జిన్నారం :**రాష్ట్ర కేబినెట్ లో సైతం అన్ని వర్గాలకు పెద్దపీట వేసేలా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవులను కేటాయిస్తుందని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు.తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ ల చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎన్ఎంఆర్ తెలంగాణ రాష్ట్ర యువసేన కార్యకర్తలతో కలిసి నీలం మధు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు.బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు.

# చెత్త తొలగింపులో మున్సిపల్ సిబ్బందికి సంహరించండి

**నేటి సాక్షి, మెట్ పల్లి :** పట్టణ పరిధిలోని ప్రజలు ప్రతి రోజు చెత్త తొలగింపులో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. మంగళవారం వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ పట్టణంలోని పన్నెండవ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఇరవై రెండవ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలోని పన్నెండవ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను జెసిబి మరియు పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా చేపట్టడం జరిగిందని తెలిపారు. వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి వచ్చిన ప్రజలకు అవగాహన చేసి తడి పొడి హానికరముల చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని అన్నారు. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. పట్టణమును చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని, దీనికి ప్రజల సహకారం కూడ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# నారాయణపేట జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

**నేటి సాక్షి,నారాయణపేట జూన్ 10 :** నారాయణపేట మండలం అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కాలేజీలో కి ఇటీవలే మార్చబడిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన ఆస్పత్రికి చెందిన వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డ్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వార్డులకు వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఐసిటిసి, ఫార్మసీ, రిజిస్ట్రేషన్ విభాగాలను చూశారు. రిజిస్ట్రేషన్ వద్ద పేర్ల నమోదు రోగులు అధికంగా ఉండడం చూసి రోజుకు ఎంతమంది ఓపి, ఐపి పేషెంట్లు ఉంటున్నారని అక్కడి కంప్యూటర్ ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 1 నుంచి జిల్లా ఆస్పత్రి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని ఆ రోజు నుంచి ఇప్పటి వరకు 2 వేలకు పైగా వైద్య సేవలు పొందినట్లు ఆపరేటర్లు కంప్యూటర్ ద్వారా రోజుల సంఖ్య వివరాలను కలెక్టర్ కు చూపించారు. రోగులు, వారి బంధువులు కూర్చునేందుకు అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేయించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎక్స్ రే, కొత్తగా ప్రారంభించిన సిటీ స్కాన్ విభాగాన్ని ఆమె పరిశీలించారు. వాటితో పాటు ప్రసూతి విభాగం, చిన్న పిల్లల విభాగాన్ని చూశారు. ఇంకా ఏమైనా అవసరమైతే ఇండెంట్ ఇవ్వాలన్నారు. మూడో అంతస్తులో ఉన్న నాలుగు ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. చివరగా ఆస్పత్రి వెనుక భాగంలో ఎం సి హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) సెంటర్ నిర్మాణం కోసం కొనసాగుతున్న భూమి చదును పనులను, అవతలి వైపు జరుగుతున్న నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.



## ఘనంగా మానకొండూరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి



**నేటిసాక్షి, గన్నేరవరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ . సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, అనంతరెడ్డి కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, మార్గం మల్లేశం, నల్ల చంద్ర రెడ్డి, బుర్ర తిరుపతి గౌడు మైసం పెల్లి తిరుపతి , డా. నరసయ్య, దేశరాజ్ అనిల్,కళ్లెం మల్లారెడ్డి, రాపోలు అనిల్, నక్క దామోదర్, న్యాత జీవన్,న్యాత నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## నందిమల్ల యాదయ్యకు శుభాకాంక్షలు



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి :** నందిమల్ల యాదయ్య బాబాయ్ కి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ నందిమల్ల యాదయ్య ముదిరాజ్ కు నేడు ఏఐసీసీ ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర టీపీసీసీ కమీటిలో తెలంగాణా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా నియమితులైన సందర్బంగా నందిమల్ల యాదయ్య కి శ్రీనివాసపురం ఎనిమిదో వార్డుకు చెందిన మాజీ యూత్ అధ్యక్షుడు కంచె వెంకటేష్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు...

## మంత్రి ని కలిసిన పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 10 :**తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రివర్యులుగా నియమితులైన మక్తల్ శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి గారిని కలిసి శుభాకాంక్షలను నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**నేటి సాక్షి, మెట్ పల్లి :** పట్టణంలోని ప్రైవెట్ ఆసుపత్రుల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి తో కలిసి మెట్ పల్లి పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు మరియు డయాగ్నస్టిక్ సెంటర్ లు శ్రీ గణేష్ హాస్పిటల్, యశోద హాస్పిటల్, యస్ యస్ డయాగ్నస్టిక్ మరియు స్వాతి డయాగ్నస్టిక్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వీటికి నోటీసులు జారీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాత శిశు ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వండి



**నేటి సాక్షి, మెట్ పల్లి :** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు మంగళవారం హైదరాబాద్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నెం. రెండు వందల ఐదు ప్రకారం ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు కోరారు. గల్ఫ్ బాధితుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
6 హైదరాబాద్ బుధవారం 11 జూన్ 2025

# ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పులు ప్రోత్సాహించండి

**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెటుపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లతో మరియు గర్భిణీ స్త్రీలతో సమన్వయ సమావేశము మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ వంద శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేటట్లుగా ప్రతి గర్భిణీ స్త్రీ కి అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు. సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలు గురించి గర్భిణీ స్త్రీలకు మరియు తల్లులకు గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు అందించే సేవల గూర్చి క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు , ఆశలు వివరించాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు డా. కె . ప్రమోద్ కుమార్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సాజిద్, ఉపవైద్యాధికారి డాక్టర్



శ్రీనివాస్, జిల్లా మాత శిశు అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమ్యుద్దిన్, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ హక్కుల కై జీవితాంతం పోరాడిన బాలాగోపాల్



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 10 :** మానవ హక్కులను పరిరక్షించుటకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో1998 అక్టోబర్ 11న మానవ హక్కుల వేదికను స్థాపించి మానవ హక్కుల కై నిరంతరం పోరాటం సల్పిన గొప్ప పోరాట యోధుడని మానవ హక్కుల వేదిక నాయకులు సుబ్బారావు అన్నారు. మంగళవారం స్థానిక మిర్యాలగూడలోని సత్యా వతి స్మారక గ్రంథాలయంలో బాలగోపాల్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు గా కాకతీయ యూనివర్సిటీలో గణిత శాస్త్ర ప్రొఫెసర్ గా న్యాయవాదిగా తన వృత్తిని కొనసాగిస్తూ మానవుల హక్కులకై భంగం వాటిల్లు తున్న క్రమంలో తన ఉపాధ్యాయ వృత్తిని విడనాడి మానవ హక్కులను రక్షించుటకై కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బాధితులకు అండగా నిలబడిన నిరంతర హక్కుల బాటసారి బాలగోపాలని కొనియాడారు. కార్యక్రమంలో కిరణ్మయి, సరోజ విద్యావంతుల వేదిక అంబటి నాగయ్య,గణేష్ బిక్షమయ్య, జ్వాల వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బీసంరామయ్య, శర్మ, హఫీజ్, నాయుడు, హరికృష్ణ, జె వి వి రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యం

- **రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు..**
- **సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగులు**
- **ఏడాది పాలన పై స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.., ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులేస్తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాల లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటికే కేంద్ర నుంచి వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించి, పోలవరం ప్రాజెక్టు.., అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించి.., ఏపీ ప్రగతికి బాటలు వేసారని ఆయన తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు.., ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి,.. శంకుస్థాపనలు చేయించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతిని సాధించామని.., భవిష్యత్తులో ప్రజలు శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తామని చెప్పడానికి తాను గర్వపడు తున్నట్లు చిత్తూరు ఎంపి ఆనంద వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షతకు ఇదో నిదర్శనమన్నారాయన.

# 'ప్రభుత్వ పాఠశాలలో చదివి ర్యాంక్ సాధించడం అభినందనీయం




## ఓయూలో స్టేట్ 1ర్యాంక్ సాధించిన హర్షవర్ధన్‌కు ఎమ్మార్పీఎస్ ఘన సత్కారం

**నేటి సాక్షి, బెజ్జంకి :** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని పెర్కబండ %-% గుండారం గ్రామాలకి చెందిన కర్రావుల హర్షవర్ధన్ ఓస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో స్టేట్ 1%ర% ర్యాంక్ సాధించి మండలానికి గొప్ప గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బెజ్జంకి మండలకేంద్రంలోని బాలికల పాఠశాల ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో హర్షవర్ధన్‌ను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, ఉపాధ్యాయులు తప్పేట ఒదయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడం అభినందనీయం.హర్షవర్ధన్ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి, ప్రస్తుతం మర్కూక్ మండలం తీగుల గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఇదే స్ఫూర్తిగా మండలంలోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలన్న ఆకాంక్షను కలిగించాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకింది పర్శరాములు, తాడిచెట్టు భూమయ్య, స్వేరో నాయకులు బోనగిరి ప్రభాకర్, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రామంచ రవి, తిరుమలయ్య,బోనగిరి ఆనందం, బోనగిరి చంద్రయ్య, మంకాల రాజు, లింగాల శ్రీను, బి. లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కోరుతూ లేఖ

## మాజీ మంత్రి జీవన్రెడ్డి లేఖపై గ్రామస్తుల హర్షం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్రెడ్డి డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కకు సోమవారం లేఖ రాసారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో తీవ్ర లో ఓల్టేజీ సమస్య నెలకొందని తరుచు వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురౌతున్నారని ఆ లేఖలో కోరారు. రాయికల్ సబ్‌స్టేషన్ పరిధిలోకి మైతాపూర్ గ్రామాన్ని తీసుకురావడంతో అక్కడి ప్రజలు, రైతులు తరుచు విద్యుత్ సమస్యలతో అవస్థలు పడుతున్నారని వివరించారు. రాయికల్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి నుండి మైతాపూర్, కుమ్మరిపెల్లి గ్రామాలను విడదీసి మైతాపూర్కు ప్రత్యేక సబ్‌స్టేషన్ను నూతంగా మంజూరు చేస్తే లో ఓల్టేజీ సమస్య తీరుతుందని వివరిస్తూ బట్టి విక్రమార్కకు లేఖ రాసారు. తమ విద్యుత్ సమస్యను డిప్యూటీ సిఎం దృష్టికి లేఖ ద్వార తీసుకెళ్లిన జీవన్రెడ్డికి ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐదేళ్ల లోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉండాలి




**నేటిసాక్షి, రాయికల్ :** ప్రతి గ్రామంలోని ఐదేళ్ల లోపు పిల్లలంతా ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఉండి చదువుకోవాలని జిల్లా మాత శిశు సంక్షేమాధికారి నరేష్ సూచించారు. రాయికల్ మండలం కుమ్మరిపెల్లి, రాయికల్ పట్టణంలోని రెండవ అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాయికల్ అంగన్వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ నమోదును మరింత పెంచాలని కోరారు.ప్రైవేటు స్కూల్లకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత, సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, రమాదేవి, పద్మ, సుమలత,, వనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సౌదిలో ఘనంగా ఈద్ ఉల్ ఆధ ఉత్సవాలు



**నేటిసాక్షి, రాయికల్ :** సౌది ఆరేబియా లోని తెలుగు ఆసోషియేషన్ (సాటా) ఆధ్వర్యంలో రియాద్ నగరంలో ఈద్ ఉల్ ఆధ ఉత్సవాలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తెలుగు కుటుంబాలంతా ఒకే చోట చేరి ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు. సాటా అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ కుల మాతాలకతీతంగా అందరు కలిసి ఈ పండుగను జరుపుకోవడం మన ఐక్యతను సూచిస్తుందన్నారు. సాటా వ్యవస్థాపక అధ్యక్షులు మల్లేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా ఈ ఉత్సవంలో సాటా రియాద్ ఉమెన్ చాప్టర్ అధ్యక్షురాలు శర్వాణి విధ్యాధరణి, వైస్ ప్రెసిడెంట్ నూర్ మహ్మద్, రియాద్, ఇంజనీరింగ్ చాప్టర్ సింగు నరేష్కుమార్, కోర్ టీం సభ్యులు శహబాజ్, మహ్మద్ అబ్దుల్ గఫార్, అయాజ్, మిధున్ సురేష్, ముదిగొండ శంకర్, నయూం, ముజామీలుద్దీన్, ఇలియాస్, కోకిల, మంజూష, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం లో ఘనంగా ఎల్లమ్మ బోనాల జాతర



**నేటిసాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :**గన్నేరవరం మండలం కేంద్రం లో మంగళవారం రోజున గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో యువతీ యువకులు నృత్యాలు చేస్తూ శివసత్తుల పూనకాలతో రేణుక ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని పట్నాలు, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి ఒడిబియ్యం పోసి పాడి పంటలతో పిల్ల పాపలతో చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎస్సై ఎల్లయ్య గౌడ సంఘం సభ్యులు కులస్తులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
11 జూన్ 2025
హైదరాబాద్


**మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ప్రతిష్టాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి చేరాడు, ఇది అతని అద్భుతమైన క్రికెట్ కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఈ హెూదా అందుకున్న ఏడుగురు క్రికెటర్లలో ఎంఎస్ ధోని కూడా ఉన్నారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం ప్రకటించింది. వీరిలో మాథ్యూ హెడెన్ (ఆస్ట్రేలియా), హాషీమ్ ఆమ్లా (దక్షిణాఫ్రికా) వంటి గొప్పవారు ఉన్నారు.**

## ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో

# ధోనికి చోటు



ఈ గౌరవం అందుకున్న తర్వాత ఎంఎస్ ధోని మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ తరాల క్రికెటర్ల సహకారాన్ని గుర్తించే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నా పేరు రావడం గౌరవంగా ఉంది. అలాంటి ఆల్ టైమ్ గ్రేట్స్‌తోపాటు నా పేరును చూడటం అద్భుతమైన అనుభూతి. " అని ధోని అన్నారు . ఒత్తిడిలో ధోని సహనం, సాటిలేని నైపుణ్యాలతోపాటు, చిన్న ఫార్మాట్లలో అతని మార్గదర్శక నైపుణ్యాలతో, ఎంఎస్ ధోని ఆటలో గొప్ప ఫినిషర్లు, నాయకులు, వికెట్ కీపర్లలో ఒకరిగా పేరు పొందారని చెప్పుకొచ్చింది. అటువంటి పరిస్థితిలో, ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చడం ద్వారా అతన్ని గౌరవించింది. "భారతదేశం తరపున ధోని 17,266 అంతర్జాతీయ పరుగులు, 829 వికెట్లు(వికెట్ల వెనకాల), వివిధ ఫార్మాట్లలో 538 మ్యాచ్‌ల గణాంకాలు అతని ప్రతిభను మాత్రమే కాకుండా అసాధారణమైన స్థిరత్వం, ఫిట్‌నెస్‌ను ప్రతిబింబిస్తాయి" అని ఐసిసి ఒక ప్రకటనలో తెలిపింది. భారత క్రికెట్ సంధి దశలో ఉన్నప్పుడు అద్భుతమైన కెప్టెన్ గా రాణించడాని ఐసీసీ కొనియాడింది. ముఖ్యంగా 2004లో అరంగేట్రం చేసిన ధోనీ.. తన రాకను ప్రపంచానికి చాటాడు. ఆ తర్వాత 2007 వన్డే ప్రపంచకప్ లీగ్ దశలో భారత్ ఇంటిముఖం పట్టడంతో తీవ్రమైన నిరాశ స్థితిలో ఉన్నప్పుడు ధోనీ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. తొలిసారిగా నిర్వహించిన ఆ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో టైటిల్ ను భారత్ నెగ్గింది. ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై ఉత్కంఠభరిత విజయం సాధించింది. దీంతో కెప్టెన్ గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఆ తర్వాత టీమిండియా మరిన్ని శిఖరాలు అధిరోహించడంలో కీలక పాత్ర పోషించాడు. 1983లో వన్డే ప్రపంచకప్ గెలిచాక, మళ్లీ 28 ఏళ్ల తర్వాత టీమిండియా ఆ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే గెలుచుకుంది. ఆ తర్వాత రెండేళ్లకు 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ధోనీ సారథ్యంలో ఎంతోమంది మెరికల్లాంటి క్రికెటర్లు వెలుగులోకి వచ్చారు. రోహిత్ శర్మ, ఆర్పీ సింగ్, రాబిన్ ఉతప్ప, దినేశ్ కార్తీక్ లాంటి వాళ్లు సత్తా చాటారు. ఇక 2019లో అంతర్జాతీయ కెరీర్ కు వీడ్కోలు ప్రకటించాక, ప్రస్తుతం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ఇక తనకు హాల్ ఆఫ్ ఫేమ్ గౌరవం దక్కడంపై ధోనీ ఆనందం వ్యక్తం చేశాడు. తరతరాలుగా మేటి ఆటగాళ్లను ఈ జాబితాలో చోటు దక్కించుకుంటున్నారని, తన పేరు కూడా ఈ లిస్టులో ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు.



# అశ్విన్‌కు భారీ ఫైన్

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు షాక్ తగిలింది. అంపైర్‌పై కోపం ప్రదర్శించినందుకు అతడికి మ్యాచ్ రిఫరీ భారీ జరిమానా విధించారు. ఏంటీ ఐపీఎల్ టోర్నీ ముగిసింది కదా, మరి ఫైన్ ఎలా పడింది అనుకుంటున్నారా మరి ఇది ఏ మ్యాచ్‌లో జరిగిందంటే అశ్విన్ ప్రస్తుతం 2025 తమిళనాడు ప్రీమియర్ లీగ్ టోర్నీలో ఆఢుతున్నాడు. ఇందులో అశ్విన్ దుండిగల్ డ్రాగన్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. టోర్నీలో భాగంగా సోమవారం దుండిగల్ డ్రాగన్స్ – ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిజాన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్‌లో సాయి కిషోర్ బంతిని స్వీప్ ఆడబోయిన అశ్విన్‌ను అంపైర్ ఎల్‌బీడబ్ల్యూగా ఔటిచ్చాడు. 5వ ఓవర్లో ఐదో బంతిని అశ్విన్ ప్యాడల్ స్వీప్ ఆడగా, బాల్ ప్యాడ్లను తాకింది. అశ్విన్ సింగిల్ కోసం పరుగెత్తగా, బౌలర్ అప్పీల్ చేశాడు. ఫీల్డ్ అంపైర్ కృతిక వెంటనే ఔటిచ్చింది. లెగ్ స్టంప్ ఆవల బంతి పిచ్ అయినట్లు రిప్లేలో స్పష్టంగా కనిపించింది. అయితే అశ్విన్, శివమ్ సింగ్ తొలి ఓవర్లోనే రెండు రివ్యూలు వాడేయడంతో, సమీక్ష తీసుకోడానికి ఛాన్స్ లేకుండా పోయింది. దీంతో తనను ఔటివ్వడంతో అశ్విన్‌కు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంపైర్ వద్ద వాదించినా ఫలితం లేకపోయింది. మైదానాన్ని వీడుతూ సహనం కోల్పోయిన అశ్విన్, బ్యాట్?ను బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ దగ్గరికి రాగానే గ్యాలరీలోకి గ్లోవ్‌ను విసిరికొట్టాడు. అశ్విన్ దురుసు ప్రవర్తనపై టీఎన్‌పీఎల్ తాజాగా చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. ఇందులో 10 శాతం అంపైర్?పై ఆగ్రహం వ్యక్తం చేసినందుకు, 20 శాతం పరికరాలు ధ్వంసం చేసినందుకు ఫైన్ పడింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నికోలస్ పూరన్




వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్?కు గురిచేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. విండీస్? టీమ్?లో నికోలస్ పూరన్?ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్? 61- వన్డేలు, 106- టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్? జట్టుకు కెప్టెన్?గానూ వ్యవహరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు. క్రికెట్ వెస్టిండీస్? నికోలస్ పూరన్?ను 'గేమ్-ఛేందర్?' అని ప్రశంసించింది. క్రికెట్?కు, వెస్టిండీస్? జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృషికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్ని నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు. 2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. 2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది. టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు. నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.


# ఆర్సీబీకి కర్ణాటక హైకోర్టులో దక్కని ఊరట

బెంగళూరు చిన్నస్వామి తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి కర్ణాటక హైకోర్టులో ఊరట దక్కలేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఆర్సీబీ మేనేజర్‌కు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన తీర్పును బుధవారం (జూన్ 11వ తేదీకి) రిజర్వ్ చేసింది. చిన్నస్వామి తొక్కిసలాట ఘటనపై తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. కర్ణాటక హైకోర్టు మంగళవారం నాడు (జూన్ 10న) మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లేకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. జూన్ 11 వరకు రిజర్వ్ చేయాలని కోర్టు సూచించింది. జూన్ 6న పోలీసులు సోస్లేను అరెస్టు చేశారని తెలిసిందేఆర్సీబీ మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లే తనను అరెస్ట్ చేయడంపై హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఆర్సీబీ మేనేజర్ సోస్టేకు కోర్టులో ఊరట దక్కలేదు. ఇప్పుడు ఈ కేసులో తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. సోస్లే తన అరెస్టు చట్టవిరుద్ధమని మధ్యంతర బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ ఆదేశాల ద్వారా పోలీసులు ప్రభావితమై అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటక హైకోర్టు సోస్లేకు బెయిల్ నిరాకరించింది. %=జదీ% ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలిచింది. ఐపీఎల్ చరిత్రలో అది వారికి తొలి ఐపీఎల్ ట్రోఫీ. మరుసటి రోజు (జూన్ 4న) విన్నింగ్ సెలబ్రేషన్ చేయాలని ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. దాంతో ట్రోఫీని చూడటానికి, ఆర్సీబీ జట్టు విక్టరీ వేడుకలో భాగం కావాలనుకున్నారు. చిన్నస్వామి స్టేడియం వద్దకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు వారిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో స్టేడియం వ్ద తొక్కిసలాట జరగడంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలలో భాగంగా పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఇస్తామని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే నష్టపరిహారం పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారికి రూ.25 లక్షలు నష్టపరిహారంగా అందజేస్తుంది. ఫ్రాంచైజీ RCB కూడా మరణించిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రకటించింది.



# నా జిడ్డు బ్యాటింగ్ వల్లే పంజాబ్‌కు ఓటమి

## యువ బ్యాటర్ నెహాల్ వధేరా



ఐపీఎల్ 2025 ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓటమికి తన బ్యాటింగ్ వైఫల్యమే ప్రధాన కారణమని యువ బ్యాటర్ నెహాల్ వధేరా అన్నాడు. తాను ఇంకాస్త మెరుగ్గా ఆడి ఉంటే పంజాబ్ విజయం సాధించేదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన పంజాబ్ కింగ్స్.. 11 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరింది. కానీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో ఓటమిపాలై తృటిలో టైటిల్ చేజార్చుకుంది. 191 పరుగుల లక్ష్యఛేధనలో 18 బంతులాడిన నెహాల్ వధేరా 15 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(1) కూడా తీవ్రంగా నిరాశపర్చాడు. దాంతో శశాంక్ సింగ్(30 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 61) ఒంటరి పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫైనల్ మ్యాచ్‌పై స్పందించిన నెహాల్ వధేరా.. తమ ఓటమికి పిచ్ కండిషన్స్‌ను సాకుగా చూపించలేనని స్పష్టం చేశాడు. తాను వేగంగా ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. 'ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓటమికి పూర్తి బాధ్యత నాదే. ఆ సమయంలో నేను ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేసుంటే ఖచ్చితంగా విజయం సాధించేవాళ్లం. పిచ్‌ను నేను నిందించను. ఎందుకంటే ఇదే వికెట్‌పై ఆర్సీబీ 190 పరుగులు చేసింది. నేను ఆటను ఆఖరి వరకు తీసుకెళ్తాం అనుకున్నాను. చివరి వరకు క్రీజులో ఉండి విజయలాంఛనాన్ని పూర్తి చేయాలని భావించాను. కానీ అలా చేయలేకపోయాను. నేను ఇప్పటి వరకు ఆడిన టోర్నీల్లో వేగంగా ఆడిన ప్రతీసారి ఆశించిన ఫలితం దక్కింది. కానీ ఫైనల్ మ్యాచ్‌లో మాత్రం పత్రికూల ఫలితం ఎదురైంది. కొన్ని రోజులు మన ఆటకు అనుకూలించవు. ఆ రోజు కూడా నాకు కలిసి రాలేదు. ఇందుకు నాకు ఎలాంటి పశ్చాతాపం లేదు. వికెట్లు పడుతున్నా.. ఆటను చివరి వరకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాను. కానీ నేను ఇంకొంచెం వేగంగా ఆడాల్సింది. ఈ ఓటమి ద్వారా నేను నేర్చుకున్న విషయం ఇదే. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితుల్లో వేగంగా ఆడే ప్రయత్నం చేస్తాను. రెండో మ్యాచ్‌లోనే నాకు ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడే అవకాశం దక్కుతుందని అస్సలు ఊహించలేదు. అదృష్టవశాత్తూ.. ఆ మ్యాచ్‌లో మేం ముందుగా బౌలింగ్ చేశాం. ఛేజింగ్ సమయంలో రింకీ పాంటింగ్ వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగాల్సి ఉంటుందని చెప్పాడు. నేను గత ఇంటర్వ్యూలో చెప్పినట్లుగా నా దగ్గర ఒక్క క్రికెట్ కిట్ మాత్రమే ఉండేది. ఐపీఎల్‌కు కూడా ఒక్క కిట్‌తోనే వచ్చాను. సాధారణంగా ఆటగాళ్లు ఎక్స్‌ట్రా కిట్‌తో వస్తారు. నేను మాత్రం ఒక్క కిట్‌తోనే ఆడాలనుకున్నాను. ఆ మ్యాచ్‌లో నాపై ఎలాంటి ఒత్తిడి లేదు. నేను నేరుగా రికీ పాంటింగ్ వద్దకు వెళ్లాను. మ్యాచ్‌ను ముగించాలని రికీ పాంటింగ్ చెప్పారు. నేను ముగిస్తానన్నాను. సహజంగా ఆడుతూ లూజ్ బాల్స్‌ను బౌండరీకి తరలించాను.'అని నెహాల్ వధేరా చెప్పుకొచ్చాడు.



## మెహ్రీన్ ఎలా అయ్యిందో చూడండి



నాని హీరోగా నటించిన కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మెహ్రీన్. ఈ అమ్మడు మొదటి సినిమాలో అందంతో ఆకట్టుకోవడంతో పాటు జూనియర్ మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్‌ను సొంతం చేసుకుంది. మిల్కీ బ్యూటీ తమన్నా రేంజ్‌లో ఈ అమ్మడికి టాలీవుడ్‌లో ఫ్యూచర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఆమెకు లక్ కలిసి రాలేదు. హీరోయిన్‌గా చేసిన సినిమాల్లో కొన్ని సూపర్ హిట్ అయ్యాయి. అయినా కూడా యంగ్ స్టార్ హీరోలకు జోడీగా ఈ అమ్మడికి నటించే అవకాశం దక్కలేదు. ఆ మధ్య వరుస సినిమాలు చేసిన మెహ్రీన్ ఈ మధ్య సినిమాలే చేయడం లేదు. చివరగా మెహ్రీన్ తెలుగులో 'ఎఫ్ 3' సినిమాలో కనిపించింది. ఎఫ్ 2 లో ఈమె చేసిన హనీ పాత్రకు మంచి స్పందన దక్కింది. అందుకే ఎఫ్ 3 లోనూ అదే పాత్రలో మెహ్రీన్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి నటింపజేశాడు. ఎఫ్ 3 సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దానికి తోడు మెహ్రీన్ పాత్ర మరీ నాసిరకంగా ఉంది అంటూ విమర్శలు వచ్చాయి. అందుకే మెహ్రీన్ హీరోయిన్‌గా తెలుగులో ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అవుతోంది. ప్రస్తుతం ఒక కన్నడ మూవీ తప్ప మరే సినిమాలను ఈ అమ్మడు చేయడం లేదు. త్వరలో తెలుగులో ఈమె సినిమాలు చేయాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. సినిమాలతో పెద్దగా సందడి చేయకున్నా హీరోయిన్‌గా ఆఫర్లు రాకున్నా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఈమె షేర్ చేసే అందాల స్కిన్ షో ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉన్నాయి. మెహ్రీన్ హీరోయిన్‌గా వచ్చిన పాపులారిటీ కంటే ఆమె అందంగా కనిపిస్తూ షేర్ చేసిన ఫోటోల వల్ల వచ్చిన పాపులారిటీ ఎక్కువ అనే అభిప్రాయం సైతం కొందరు వ్యక్తం చేస్తూ ఉంటారు. ఆకట్టుకునే మెహ్రీన్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుందని మరో సారి నిరూపితం అయింది. అందంగా కనిపించడం మాత్రమే కాకుండా ఫోటోలకు అద్భుతమైన ఫోజ్‌లు ఇవ్వడం అనేది మెహ్రీన్‌కి మాత్రమే సాధ్యం అంటూ ఉంటారు.

## మాల్దీవుల బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా

పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు- తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా -కైఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా బలోపేతం చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు.

## నా పెళ్లి అయింది.. శ్రేయస్ పిల్లలకు తల్లిని నేనే!



టీం ఇండియా ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌కి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టీం ఇండియా జట్టులో ప్రతి ఒక్కరికీ కోట్లాది మంది ఫ్యాన్స్ ఉంటారు. అలాంటిది స్టార్ ప్లేయర్ కావడంతో శ్రేయస్ అయ్యర్‌కి ఫాలోయింగ్ మరింత ఎక్కువ ఉంటుంది అనడంలో సందేహం లేదు. కోట్లాది మంది అభిమానించే శ్రేయస్ అయ్యర్ పై ఒక టీవీ స్టార్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చాలా మంది షాక్ అయ్యే విధంగా కూడా ఉన్నాయి. బిగ్‌బాస్ 18 ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ఈ దుబాయ్ ముద్దుగుమ్మకు శ్రేయస్ అయ్యర్ అంటే అభిమానం కంటే ఎక్కువ. అందుకే అతడిని పెళ్లి చేసుకున్నాను అని ప్రకటించింది. దుబాయ్‌లో నివాసం ఉండే నటి ఎడిన్ రోజ్ మాట్లాడుతూ... శ్రేయస్ అయ్యర్‌తో నాకు పెళ్లి అయింది. నా మనసులో ఇప్పటికే నేను అతడికి భార్యగా ఉన్నాను. అతడి పిల్లలకు తల్లిని కూడా అనుకుంటున్నాను. అతడు నా జీవితంలో ఒక భాగంగా ఉన్నాడు. అతడితో జీవితం పంచుకుంటున్నట్లుగానే నేను నా జీవితాన్ని సాగిస్తున్నాను అంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. అతడికి ఉన్న ఫాలోయింగ్ కారణంగా ఎడిన్ రోజ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుందని, కేవలం పబ్లిసిటీ కోసమే ఆమె ఇలా మాట్లాడుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఆమె మాటల్లో నిజాయితీ కనిపిస్తుందని, ఆమె చేస్తున్న వ్యాఖ్యల్లో ప్రేమ కనిపిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ ను వివాహం చేసుకున్నట్లుగా భావిస్తున్నట్లు ఎడిన్ రోజ్ విషయం గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె తన అభిమానంను చాటుకునే విధానం ఇది కాదు అంటూ కొందరు అంటూ ఉంటే, కొందరు మాత్రం ఆమె ఇలా చేయడం ద్వారా శ్రేయస్ అయ్యర్‌ను వివాహం చేసుకోవచ్చు అని భావిస్తూ ఉంటుంది అంటున్నారు. మొత్తంగా శ్రేయస్ అయ్యర్ దృష్టిని ఆకర్షించడం కోసం ఈమె చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. ఆమె అభిమానంలో, ప్రేమలో నిజాయితీ ఉంటే కచ్చితంగా శ్రేయస్ ఆమెను కలుస్తాడు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శ్రేయస్ ప్రస్తుతం మంచి ఫామ్‌తో క్రికెట్‌లో కొనసాగుతున్నాడు. బిగ్ బాస్ షో ద్వారా ఇండియన్ బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు ముందు ముందు బాలీవుడ్ సినిమాల్లో కూడా నటించే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్, సౌత్ సినిమాల్లో ఆఫర్లు వస్తే కాదు, వద్దు అనకుండా నటించేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆకట్టుకునే విధంగా ఉండే ఈ అమ్మడిని నిజంగానే శ్రేయస్ అయ్యర్ పెళ్లి చేసుకోవచ్చు కదా అంటూ కొందరు సరదాగా సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతూ ఉంటారు. ఇంతకు ఈమె గురించి శ్రేయస్ అయ్యర్ ఎలా స్పందిస్తాడు, ఈమె విషయాలు అతడి వద్దకి చేరి ఉంటాయా అనేది తెలియాల్సి ఉంది.

## విజయ్ దేవరకొండ కింగ్‌డమ్‌కు విఎఫ్ఎక్స్ ఎఫెక్ట్

### జూలైకి వాయిదా పడడం ఖాయమంటూ వార్తలు



ఇవాళ భారీ తెలుగు సినిమాలన్నీ విఎఫ్ఎక్స్ మీదనే ఎక్కువగా ఆధారపడి వుంటుతున్నాయి. ఆ వర్క్ కాస్తంత ఆలస్యమైనా... పోస్ట్ ప్రొడక్షన్ లో ఊహకందని జాప్యం ఏర్పడుతోంది. దాంతో సినిమాలను ముందు ప్రకటించిన తేదీకి విడుదల చేయలేని నిస్సహాయ స్థితిలోకి నిర్మాతలు జారిపోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా కూడా ఈ కారణంగానే వాయిదా పడింది. తాజాగా విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మూవీ మళ్లీ వాయిదా పడేలా ఉంది. ఇప్పటికే మే 30న రిలీజ్ చేస్తామని గతంలోనే ప్రకటించినా.. చివరకు జులై 4కు వాయిదా వేశారు. ఇప్పుడు మళ్లీ వాయిదా వేస్తారని తెలుస్తోంది. కింగ్ డమ్ కంటే ముందే నితిన్ నటించిన తమ్ముడు మూవీ జులై 4న రిలీజ్ డేట్ ప్రకటించింది. తమ్ముడు మూవీ ఉన్నా సరే రిలీజ్ కు ముందు దేర్ చేసింది. కానీ ఇప్పుడు వెనకడుగు వేస్తున్నట్టు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జూన్ 12 నుంచి తప్పుకుంది. చూస్తుంటే వీరమల్లు జులై మొదటి వారంలోనే రిలీజ్ కు రెడీ అవుతున్నట్టు సమాచారం. వీరమల్లు జులై మొదటి వారంలోనే వస్తే తమ కింగ్ డమ్ మూవీని వాయిదా వేసుకుంటామని ఇప్పటికే నాగవంశీ క్లారిటీ ఇచ్చాడు. నిన్న అమేజాన్ తో ముంబైలో వీరమల్లు టీమ్ చర్చలు జరిపింది. ఆల్రెడీ అమేజాన్ వాళ్ల అడ్వాన్స్ ఇవ్వడంతో.. ఇప్పుడు త్వరగా రిలీజ్ చేయాలని ఒత్తిడి పెడుతున్నారంట. వీటన్నింటి నేపథ్యంలో వీరమల్లు జులైకే షిఫ్ట్ అయినట్టు- తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో ప్రకటన కూడా రాబోతోంది. ఎటు చూసుకున్నా కింగ్ డమ్ వాయిదా తప్పేలా లేదు. ఎందుకంటే పోటీ- నడుమ కింగ్ డమ్ ను రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీగా లేరు. సోలోగా వచ్చి ఎక్కువ వసూళ్లు రాబట్టాలని చూస్తున్నారంట. అందుకే మరోసారి వాయిదా వేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. జులై 25కు వాయిదా వేసే అవకాశం ఉంది.

## చిన్నారుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు

### బసవతారకం ఆస్పత్రిలో కేక్ కట్ చేసిన బాలకృష్ణ



ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, చిన్నారుల సమక్షంలో బాలకృష్ణ కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఈ సందర్భంగా ఆయన బహుమతులను అందజేశారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు కేవలం ఒక నంబర్ మాత్రమేన్నారు. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తానని అన్నారు. నా దృష్టిలో నంబర్ పెద్ద విషయం కాదు. నా వయసు అందరికీ తెలిసిందే. తల్లిదండ్రుల దీవెనలతో 64 ఏళ్లు పూర్తి చేసుకున్నా. మా నాన్న కోరిక మేరకు ఒకసారి మెడిసిన్ ఎంట్రెన్స్ రాశాను. మెడిసిన్ చదవలేదు కానీ.. సినిమాల్లో డాక్టర్ పాత్రలు చేశాను. 15 ఏళ్ల క్రితం బసవతారకం ఆసుపత్రికి ఛైర్మన్ అయ్యాను. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేలా కృషి చేస్తున్నాం. బాలకృష్ణ అంటే ఏంటో ఇక నుంచి చూపిస్తాను. నాకు చాలా పొగరని అందరూ అనుకుంటారు.. అవును నన్ను చూసుకొనే నాకు పొగరు. బిరుదులకు నేను అలంకారమేమో గానీ.. బిరుదులు నాకు అలంకారం కాదు. బిరుదులు వస్తుంటాయి.. కానీ మన పని మనం చేసుకుంటూ పోవాలని బాలకృష్ణ అన్నారు. ఇకపోతే బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు విషెస్ తెలిపారు. అభిమానుల కోసం పుట్టినరోజు కానుకగా ఆయన నటిస్తోన్న 'అఖండ 2' నుంచి పవర్‌ఫుల్ టీజర్‌ను చిత్రబృందం పంచుకుంది. ప్రస్తుతం అది భారీ వ్యూస్‌తో సోషల్ మీడియాలో -ట్రెండింగ్‌లో ఉంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## విద్యార్థులకు నాణ్యమైన భోజనమే అందించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి



**నేటి సాక్షి,రామడుగు (పురాణం సంపత్) :** విద్యార్థులకు మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం రామడుగు మండలం వెదిర కస్తూరిబా బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫుడ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో తప్పనిసరిగా మెనూ అమలు చేయాలని, అలాగే ఎటువంటి లోటుపాటు లేకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, స్పెషల్ ఆఫీసర్ కవిత,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడం బాధాకరం



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 10 :** బహుజనుల నాయకుడు బహుజన హక్కుల పోరాటానికి నిత్యం పోరాడే బీసీల ముద్దుబిడ్డ మున్నూరు కాపు వర్గానికి చెందిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ శ్రీనివాస్ కి మంత్రి పదవి రాకపోవడం చాలా బాధాకరమని నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు ప్రతి సామాన్యునికి అందుబాటులో ఉండే వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి రాకపోవడం చాలా దురదృష్టకరం బాధాకరమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉరుమట్ల లక్ష్మణ్, ఆవేదన వ్యక్తం చేశారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :** అమ్మ మాట అంగన్వాడి బాట అని సిడిపిఓ మనెమ్మ అన్నారు. మంగళవారం కార్యక్రమం లో భాగంగా మండలం లోని వెల్లుల్ల ఐదవ సెంటర్ లో తల్లుల కమిటీ మరియు గర్భిణీ బాలింతలు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల పేరెంట్స్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. అంగన్వాడీలో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించే విధానం గురించి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లల మేధో వికాసం , చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆటల గురించి పాటల గురించి కథల గురించి తల్లులకు వివరించి త్రింపిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించాలని తల్లులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో సిడిపిఓతో పాటు సూపర్వైజర్ షమీం సుల్తాన, అంగన్వాడి టీచర్ నీరజ, తల్లులు, కిశోర బాలికలు అధిక పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**నేటి సాక్షి - మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 10 :** అంబేద్కర్ మాదిగ యువజన సంఘం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంటలో అంబెద్కర్ మాదిగ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా కాశవత్తుల అంజయ్య ఉపాధ్యక్షులుగా నూతిపెల్లి సురేష్ ప్రధాన కార్యదర్శి మారంపల్లి అంజయ్య, కోశాధికారి మారంపెల్లి నరేష్, కార్యవర్గ సభ్యులుగా నూతిపెల్లి శంకరయ్య మారంపల్లి అజయ్ నల్ల నరేష్ నూతి పల్లి జలంధర్, వీరిని మాజీ ఉపసర్పంచ్ నూతిపెల్లి శంకర్, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో నూతన కార్యవర్గం ముందుకెళ్లాలని మాదిగ జాతి కోసం అహర్నిశలు కష్టపడాలని మాదిగ జాతి ముద్దుబిడ్డగా నా వంతు సహాయ సహకారాలు మీకు ఎప్పుడు ఉంటాయని మనసారా కోరుకుంటూ నూతన కార్యవర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు.

# సంక్షేమ బోర్డు సాధనకు సన్నద్ధం కండి

- పోరాటాలకు పదును పెట్టండి. ఎన్ డి రవి పిలుపు
- పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఏఐటీయూసీ ఎర్రజెండా అండతో హమాలీల బ్రతుకుల లో వెలుగులు నింపుదాం నగర మహాసభలకు హమాలీ కార్మికులను సన్నద్ధం చేద్దాం శ్రీ బాలాజీ లారీలోడింగ్ మరియు అన్లోడింగ్ హమాలీ వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర సమితి సమావేశం స్థానిక బైరాగి పట్టేడ లో గల ఏఐటియుసి నగర కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీడేట్లు పెరగాలని అందుకు చాంబర్ ఆఫ్ కామర్స్ వారు పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని అలాగే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మికు లకు ఎలాంటి సంక్షేమ చట్టం ఉన్నదో అలాంటి సంక్షేమ చట్టాన్ని హమాలీ కార్మికులకు కూడా ఏర్పాటు చేయాలని ఈ సంక్షేమ చట్టంలో 50 సంవత్సరములు నిండిన ప్రతి హమాలీ కార్మికులకి కనీసం పదివేల రూపాయల పింఛన్ సౌకర్యం ఉండేలా ప్రభుత్వ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సౌకర్యాలు అందించే విధంగా చేసే పనిలో ప్రమాదాలు జరిగితే గ్రూప్ ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే ఏర్పాటు చేసి హమాలి కార్మికులను ఆదుకునే విధంగా 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రెక్కాడితే గాని డొక్కాడని హమాలీ కార్మికులకు ప్రభుత్వం చేదోడుగా నిలవాలని అలాంటి సంక్షేమ చట్టం సాధనకు ఏఐటియుసి ఎర్రజెండా ఆధ్వర్యంలో రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టాలని అందుకు తిరుపతి నాంది కావాలి అని ఆయన పిలుపునిచ్చారు అలాగే త్వరలో హమాలీ యూనియన్ నగర మహాసభలు జరపాలని అందులో గత రెండు సంవత్సరాల కాలంగా హమాలీ కార్మికులు చేపట్టిన పోరాటాలను సమీక్షించి రానున్న కాలంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల పెంపు అలాగే సంక్షేమ చట్టం సాధనకు పోరాటం నిర్మాణం విస్తరణ ప్రధాన అజెండగా మహాసభలు నిర్వహించాలని సన్నద్ధం చేయాలి అని ఆయన కోరారు ఇంకా ఈ సమావేశంలో హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ బాబు. ఈ సమావేశానికి నగర నాయకులు సారథి అధ్యక్షత వహించారు. నాయకులు సెందిల్ మోహన రాజేష్ శీను గణేష్ మునికృష్ణ వెంకటేష్ రామకృష్ణ వెంకటేష్, హమాలీ నగరనాయకత్వం పాల్గొన్నారు

# గజమాలతో మంత్రి వాకిటి శ్రీహరికి ఘన సన్మానం

### హాజరైన పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 10 :** నారాయణ పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి గా అయినందుకు గాను పేట నియోజకవర్గం లోని మరికల్ మండల కేంద్రంలో ఇంద్ర గాంధీ చౌరస్తాలో పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరికి ఘనంగా శాలువలతో గజమాలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఇంద్ర గాంధీ చౌరస్తా లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సన్మాన కార్యక్రమం లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటరామరెడ్డి, గొల్ల కృష్ణయ్య, శివకుమార్, బెలగొంది వీరన్న, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి, మరికల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు మండల నాయకులు భూప నర్సింలు, బంగారు నారాయణ, జనార్ధన్, శ్రీనివాసులు ఏ, ఆంజనేయులు, సూర్య ప్రకాష్ ఆనంద్ కుమార్ తదితరులు

# పేద మధ్యతరగతి ప్రజలకు అనుకూల ధరలో తుడా ఫ్లాట్స్

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుకూలమైన ధరలతో తుడా ఫ్లాట్స్ ను విక్రయిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. రేణిగుంట మండలం సూరప్పకశం లోని పద్మావతి నగర్ తుడా లేఔట్ ను మంగళవారం తుడా అధికారులతో కలిసి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. లేఅవుట్ ప్లానింగ్ ను అధికారులు తుడా చైర్మన్ కు వివరించారు. కమర్షియల్ కు, రెసిడెన్షియల్ కు కేటాయించిన ప్లాట్స్ ను మ్యాపింగ్ ద్వారా అధికారులు వివరించారు. జంగిల్ క్లియరెన్స్ చేసి వీలైనంత త్వరగా మౌలిక వసతులు కల్పించి వేలానికి వెళ్లాలని తుడా చైర్మన్ అధికారులకు సూచించారు.. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సూరప్పకశం పద్మావతి నగర్ తుడా లేఔట్ లో ఇంకా 270 ఫ్లాట్లు అమ్మకానికి ఉన్నాయని తెలియజేశారు. పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనువైన ధరకు ఫ్లాట్లను విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడ సెక్రటరీ శ్రీకాంత్, ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ సుజన, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, జాయింట్ ప్లానింగ్ ఆఫీసర్ వాసుదేవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రయ్య, డివిజనల్ ఇంజనీర్ నరేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంగళవారం నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు సభాముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లగుంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్,రామన్ గౌడు, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, నాగరాజు, ఎల్ రాములు, చెన్నయ్య, టైసన్ రాఘవేంద్ర, పెంట మీద రాఘవేంద్ర, ఏ ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, జంగిడి రఘు, జంగిడి ఆంజనేయులు నారాయణ జనార్దన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై సమాచారం ఇవ్వండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడంతో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకు గాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి జడ్పీ పాఠశాలలో పరిశుభ్రతపై శిక్షణ



**నేటి సాక్షి పెద్దపల్లి:** పెద్దపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం పరిశుభ్రతపై శిక్షణ ఇచ్చారు. దీనికి డీఈవో డీ మాధవి హాజరై, మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవన్నారు. పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్లు, వాష్ రూమ్స్, కారిడార్లు, మెట్లు, ఆటస్థలాలు, అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు, కార్యాలయ ప్రాంతాలు, నీటి ట్యాంకులు, హ్యాండ్ వాషింగ్ స్టేషన్లను ఎలా శుభ్రపరచాలో అనే అంశంపై ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ తీసుకున్న వారు అన్ని మండల కేంద్రాల్లోని పాఠశాలల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టీ సురేందర్, రిసోర్స్ పర్సన్ దయాకర్, సమన్వయకర్త అజీమ్ దబీర్ పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే ప్రాజెక్టుల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** భూసేకరణ పూర్తయిన వెంటనే రైతులకు పరిహారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్ట్, పరకాల నియోజక వర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్ట్, జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్ట్ ల భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపు, భూసేకరణ పురోగతి అంశాలపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవే అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే ప్రాజెక్ట్ లకు సంబంధించి కొనసాగుతున్న భూసేకరణ, పరిహారం చెల్లింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ను వేగవంతంగా పూ-ర్తయ్యేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆలస్యం చేయకుండా సంబంధిత రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, నేషనల్ హైవే, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 10 :**భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మరికల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. తహసిల్దార్, నాయబ్ తహసిల్దార్ నేతృత్వంలోని రెండు బృందాలు ఏర్పాటుచేసి రోజూ ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. మాధ్వార్ సదస్సులో ఏ ఏ భూ సమస్యలు ఎక్కువ వచ్చాయని మరికల్ తహసిల్దార్ రామ్ కోటి ని అడిగి తెలుసుకున్నారు. బల్క్ గా ఏ సమస్య వచ్చిందని అడిగారు. ఎక్కువగా మిస్సింగ్ సర్వే నంబర్లు, పెండింగ్ మోటేషన్, తప్పుడు పేర్ల నమోదు, పూర్తిస్థాయిలో భూమి నమోదు కాకపోవడం లాంటి సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ తెలిపారు. అయితే అక్కడికక్కడే పరిష్కరించే భూ సమస్యల దరఖాస్తులను క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# గాగిల్లాపూర్ లో ఎల్లమ్మ తల్లి బోనాలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో భాగంగా ఎల్లమ్మతల్లి పట్నాలు, బోనాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మతల్లి ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు ఇళ్ల నుంచి డప్పుచప్పుల నడుమ బోనం ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా శివసత్తుల పూనకాలతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో ఘనంగా హన్మండ్ల భాస్కర్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ జన్మదిన వేడుకలు గుండారంలోని పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బెజ్జంకిలో మంగళవారం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజులు పురస్కరించుకొని కేకు ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండారం మాజీ ఎంపీటీసీ ఎలుక దేవయ్య పూర్వ విద్యార్థులు సాన వేణు, గొడ్డటి బాబు, పర్ష నాగరాజు, పోతుల హరీష్, సామీడి పవన్, గునుకుల కొండాపూర్ పాలకేంద్రం చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 10 :** నారాయణపేట పట్టణంలోని అశోక్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ గజలేశ్వరిదేవి దేవాలయంలో మంగళవారం జరిగిన జాతర మహెూత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో, అశోక్ నగర్ కాలనీవాసులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు నారాయణపేట ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరినట్లు రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు గౌడుగు వెంకటేష్, లక్ష్మణ్, నర్సింహులు, వెంకటేష్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, శ్రీనివాస్, కృష్ణ యాదవ్, చామకూర నగేష్, వై.సంతోష్, నందుకుమార్, నాగురావు, ఎం.సంతోష్, రాజు, వంశీరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా కరకమాని గంగమ్మ జాతర

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సర్పంచ్ భువనేశ్వరి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలోని వెదురు కుప్పం మండలం పాత గుంటలో వెలసిన కరకమాని గంగమ్మ జాతర వైభవోపేతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ భువనేశ్వరి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు ఆమెతో పాటు గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో అంబళ్ళు తో గ్రామ పురవీధుల్లో అమ్మవారి నామ స్మరణలతో మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి అంబళ్ళు నైవేద్యంగా సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కు లు తీర్చుకున్నారు అదేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బొమ్మిడి పూడి బొజ్జా రెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మిడిపూడి భువనేశ్వరి ఊరేగింపుగా పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించిననంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా ఎనమలమంద దళిత వాడ,గెరికదొన,దామరకుప్పం గ్రామాల్లో గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# మరికల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరీష్ కుమార్ కు చెన్నయ్యలకు ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో మంగళవారం మరికల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో మరికల్ గ్రామ హరీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్యల జన్మదిన వేడుకల సందర్భంగా కార్యకర్తల ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలతో ఘనసన్మన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యం లో హరీష్ కుమార్, చెన్నయ్య లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, బెలగొందు వీరన్న, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, రామకృష్ణారెడ్డి, టైసన్ రాఘవేంద్ర, జంగిడి రవి, జంగిడి ఆంజనేయులు, రామకృష్ణ, ఏ. అంజనేయులు,పెంట మీద రఘు,కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## నారాయణపేట సీఐ శివ శంకర్.



**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 10 :**నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోలి పోలీసు సిబ్బంది నారాయణపేట బస్టాండ్, మరియు బ్యాంకుల వద్ద ఉన్న ప్రజలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బస్టాండ్ లో ప్రయాణికులు బస్సులు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తగా ఉంటూ తమ విలువైన బంగారు వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ఏమరపాటు ఉండరాదని సూచించారు. బ్యాంకులలో, ఏటీఎంలో ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలి




**నేటి సాక్షి నల్లబెల్లి, జూన్ 10 :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎం పి యు పి ఎస్ లెంకాలపల్లి పాఠశాలలో 35 మహిళా సంఘాల గ్రూప్ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు 150 మంది పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను గురించి వివరించడం జరిగింది కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపేవిధంగా సహకరించగలరని కోరారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారిని ఎం అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడం కోసం గ్రామ ప్రజలు సహకరించగలరని మీ యొక్క సహకారం పాఠశాలలకు అందించగలరని అన్నారు.ఈ సమావేశంలో ఏ పి ఎం.సునీత, ఏ ఏ పి. చైర్పర్సన్ స్వరూప, వివో సుల్తాన్, పాఠశాల ఉపాధ్యాయులు సి . ప్రవీణ్ ప్రసాద్ రావు జకీర్, కృష్ణారెడ్డి ,భారతి లక్ష్మణ్ సిఆర్పి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో బలమైన భారత్ నిర్మాణం

## బెజ్జంకిలో బీజేపీ మండల సమావేశంలో ఎర్రబెల్లి సంపత్ రావు వ్యాఖ్యలు



**నేటి సాక్షి, బెజ్జంకి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బలమైన భారత్ నిర్మితమవుతుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలో బీజేపీ మండల సమావేశం మండల అధ్యక్షుడు కొలిపాక రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సంపత్ రావు, మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిందని కొనియాడారు. పహాల్గాం ఘటనకు ప్రతిగా నిర్వహించిన 'ఆపరేషన్ సింధూర్' ద్వారా ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి, పాకిస్తాన్‌కి తగిన బుద్ధి చెప్పిందని భారత్ సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత మోదీ నాయకత్వానిదే" అని చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి విజయం సాధించేలా కార్యకర్తలు ప్రణాళికతో పని చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలతో రచ్చబండల ద్వారా ప్రభుత్వం వైఫల్యాలను చర్చించాలని పిలుపునిచ్చారు. కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా ఎదిగిన బండి సంజయ్, పార్టీకి, కార్యకర్తలకు, దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు, మహిళా నాయకురాలు బండిపల్లి సునీత గౌడ్, నాయకులు కొత్తపేట రామచంద్రం, రాచకొండ శ్రీధర్ రావు, దారం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి కృషి

## హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.మంగళవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మాణంలో ఉన్న రోగుల సహాయకుల భవనం, బ్లడ్ బ్యాంక్ ప్రధాన గేట్ పక్కన ఉన్న ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ ప్రసూతి ఆసుపత్రిలో ఓపి సేవలను, స్కానింగ్ రూమ్, ప్రసవానంతర వార్డులను పరిశీలించారు. ప్రసవానంతర వార్డు లోని బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి లోని సెమినార్ హాల్ లో



నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న పేషంట్ బెడ్ల సంఖ్య, రోజుకు ఓపీ సేవలకు వస్తున్న వారి సంఖ్య, ఇప్పుడున్న వసతులు, వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి నిర్వహణకు వస్తున్న బడ్జెట్, తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, కమిటీ సభ్యులకు తెలియజేశారు. సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రసూతి ఆస్పత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతల సంఖ్య ఎక్కువగా ఉంటున్నందున ఆస్పత్రి నిర్వహణ బాగుండాలని అన్నారు. ఆసుపత్రిలో తాగునీరు , పారిశుధ్య నిర్వహణ బాగుండాలన్నారు. ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు వైద్య సేవలు అందించే విధంగా ఒక పాథాలజిస్ట్ అందు బాటులో ఉండే విధంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. నియోనాటల్ విభాగం ఉన్నందున అందుకు సరిపోను మందులు, వైద్య ఉపకరణాలు ఉండాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కావాల్సిన ప్రతి పాదనలు తమకు అందించి నట్లయితే ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఔషధాలు పంపిణీకి సంబంధించి సెంట్రల్ డ్రగ్ స్టోర్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వ్యాసెక్టమి శిబిరాలను నిర్వహించాలని అలాగే డాక్టర్లకు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీ సంబంధించిన శిక్షణ అందించాలని వైద్య అధికారులకు సూచించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధికి, వసతులు కల్పనకు తగిన ప్రతిపాదనలు వైద్యాధికారులు అందజేయాలని అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రి బెడ్ల సంఖ్య, భర్తీ చేయాల్సిన వైద్యులు, సిబ్బంది సంఖ్య, ఇతర వసతులను కల్పించేందుకు సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం కేటాయించే నిధులను అవసరమైన ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కు వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి ప్రసూతి, వైద్య సేవలు నిమిత్తం ఎక్కువ మంది వచ్చే విధంగా కృషి చేయాలని ఆస్పత్రి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు అయ్యేవిధంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని సరి చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా ప్రసూతి సేవలు పొందేవిధంగా వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి బడ్జెట్, అభివృద్ధి, మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి, వసతులు, బడ్జెట్, వైద్యులు సిబ్బంది, తదితర అంశాలను సమీక్షా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఆసుపత్రి కి కావాల్సిన మౌలిక వసతుల గురించి ప్రతిపాదనలు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. వారం పది రోజుల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రానున్నారని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలతో ఎమ్మెల్యే లతో కలిసి ముందుగా వైద్య ఆరోగ్య మంత్రిని, ఆ తదుపరి సీఎం దృష్టి కి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి కి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం 2009లో జరిగిందని, ఇప్పుడు 16 ఏళ్ల తరువాత మళ్ళీ అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల ఫలితాలను త్వరలోనే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి గురుకులానికో క్రాఫ్ట్ టీచర్ ని నియమించాలి

## లాంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజ్మీరా సుశీల బాయి డిమాండ్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ లోని లష్కర్ బజార్ లోని టైలర్ ట్రెనింగ్ సెంటర్ ని లాంబాడ హక్కుల పోరాట సమితి మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అజ్మీరా సుశీల బాయి సందర్శించారు. ఈ సందర్భంగా సుశీల బాయి మాట్లాడుతూ ప్రతి ఏటా వేల సంఖ్యలో నిరుద్యోగులు డ్రాయింగ్ లో శిక్షణ తీసుకుంటున్నారని , ప్రతి గురుకులంలో ఒక క్రాఫ్ట్ టీచర్ ఉండాలనే నిబంధనలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని భర్తీ చేయడం లేదని వాటిని వెంటనే భర్తీ చేసి ట్రెనింగ్ తీసుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు భర్తీ చేయక పోవడం వల్ల విద్యార్థులు సైతం ఎంతో నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు కుట్టు మెషిన్ లలో చిత్ర లేఖనం లో నైపుణ్యాలను నేర్పించుటకు అనేక సెంటర్ లు ఏర్పాటు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేర్చుకున్న వారికి ఉపాధి కల్పించక పోవడంతో ప్రయోజనం లేదని అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆ కాళీలు భర్తీ చేయాలని సుశీల బాయి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్. సుగుణ, బి. ఉషారాణి, స్వాతి, యం. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేటి సాక్షి - మేడిపల్లి దుమాల అనీల్ జూన్ 10 :** మేడిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి మండలాల దశాబ్దల కోరిక అయినటువంటి జూనియర్ కాలేజ్ మంజూరు ఆయన సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో కళాశాల లెక్చరర్లు మరియు స్థానిక నాయకులు మండల కేంద్రంలోని ఇటీవలే టెన్త్ పాసైన విద్యార్థులు ఇంటి వద్దకు వెళ్లి కళాశాలలో చేరాలని ఇంటింటికి వెళ్లి అభ్యర్థించారు ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాట్లాడుతూ ఎనికల సందర్భంలో చెప్పిన విధంగా జూనియర్ కాలేజ్ ఇప్పిచినటువంటి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీను, అన్న కి ఉమ్మడి మండల ప్రజలు, విద్యార్థులు మండల నాయకులు తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు మంజూరు ఇప్పించడమే కాకుండా ఇదే సంవత్సరం తరగతులు ప్రారంభించడం రామచరణ్ జరుగుతుంది జూనియర్ కళాశాలను ఉమ్మడి మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం మండల కేంద్రంలో దశాబ్దలకైనటువంటి జూనియర్ కాలేజీ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీను అన్న కృషితో సాధించుకున్నామని దాన్ని విద్యార్థులు అధికంగా చేరి విజయవంతం చేయగలరని లెక్చరర్లు స్థానిక నాయకులు కోరారు.

# ఎకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలిసి పాకాల సరస్సు, పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పాకాలను ఎకో టూరిజం గా మరింత అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అటవీ శాఖ అనూజ్ అగర్వాల్ తో కలిసి క్షేత్ర స్థాయిలో నర్సంపేట రేంజ్ లోని పాఖాలలో గ్రీన్ హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేసిన బయోడైవర్సిటీ పార్కును, బట్టర్, ట్రెక్కింగ్, సైక్లింగ్, పగోడాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ పాకాల సరస్సులో బోటింగ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆకర్షించే విధంగా పాకాల సరస్సు పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయుటకు పటిష్టమైన ప్రణాళికలు రచించాలని డీఎఫ్ఓకు సూచించారు. అందులో భాగంగా బయో డైవర్శిటీ పార్క్ ను మరింత అభివృద్ధి పరచడం, పర్యావరణ పర్యాటక అభివృద్ధి చేయాలని, సఫారీ ట్రాక్ ఏర్పాటు, మూలికల తోట పునరుద్ధరణ, సందర్శకులకు రాత్రి బస సౌకర్యాల అభివృద్ధి, చెరకు ప్యాచ్ అభివృద్ధి, పర్యావరణ పర్యాటక సంబంధిత కార్య కలాపాలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తన సొంత ఇంటి కే కన్నం వేశాడు

- **16 తులాల బంగారం అపహరణ చేసిన వైనం**
- **24 గంటల్లోనే కేసును చేదించిన మిల్స్ కాలనీ పోలీసులు**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడని అంటారు. కానీ ఆ నానుడి సరికాదని చూపారు మిల్స్ కాలనీ పోలీసులు. తన ఇంట్లోనే దొంగతనం చేసిన ఇంటి దొంగని 24 గంటల్లోనే పట్టుకున్నారు. కేసు వివరాలను మంగళవారం వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడిస్తూ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖిలా వరంగల్ పడమర కోటకు చెందిన గుర్రపు రామకృష్ణకు భార్య సవిత రాణి, కుమారుడు జయంత్, కుమార్తె శ్రీనిధి ఉన్నారు. ఈనెల 8వ తేదీన గుర్రం రామకృష్ణ భార్య, కుమార్తెతో కలిసి హైదరాబాదులో ఓ శుభ కార్యానికి వెళ్ళాడు. ఫంక్షన్ ముగించుకొని తిరిగి అదే రోజు రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్నారు. బీరువా తాళాలు తెరచి ఉండగా అనుమానంతో లోపల వెతకగా అందులో ఉండవలసిన ఆరున్నర తులాల హారం, ఐదున్నర తులాల చిన్న హారం, రెండు బంగారు గొలుసులు, రెండు తులాల నెక్లెస్ మొత్తం 16 తులాల బంగారు ఆభరణాలు చోరికి గురయ్యాయి. దీంతో కంగుతిన్న బాధితుడు వెంటనే మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సెంట్రల్ జోన్ డిసిపి సలీమా బేగం ఆదేశాల మేరకు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ మరియు సిబ్బంది వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం ఫోర్ట్ రోడ్డు జంక్షన్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా నిందితుడు పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని వద్ద నుండి 11.16 తులాల బంగారం రికవరీ చేయడం జరిగింది. నిందితుడు జయంత్ (23) హనుమకొండ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బిబిఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అదే కాలేజీలో ఒక అమ్మాయి తో ప్రేమ వ్యవహారం నడిపిస్తూ జల్సాలకు డబ్బులు అవసరం అవ్వడం మరియు గతంలో హైదరాబాదులో ఒక ఫుడ్ కోర్ట్ పెట్టి నష్ట పోవడంతో, చేసిన అప్పులు తీర్చడం కష్టంగా మారడంతో సొంత ఇంట్లోనే దొంగతనానికి పూనుకున్నాడు. ఇంట్లో వారు ఫంక్షన్కు వెళ్లగా అదే అదునుగా భావించి ఇంట్లోని బంగారం దొంగతనం చేసి కొంత బంగారం కరిగించి అమ్ముదామని తీసుకెళ్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు. దొంగతనం కేసు చేదించడంలో ప్రతిభ కనబరచిన మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ లు శ్రీకాంత్, సురేష్, కానిస్టేబుల్ లు ప్రవీణ్ రెడ్డి, వాజిద్ పాషా, నరేందర్, హెూంగార్డు రఫీ మరియు ఇతర సిబ్బందిని వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.

**తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలి - ఎసిపి నందిరామ్ నాయక్**

తల్లిదండ్రులు యుక్త వయసు వచ్చిన పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వరంగల్ ఎసిపి నందిరామ్ నాయక్ తెలిపారు. టీనేజ్లో ఉన్నప్పుడు చెడు అలవాట్ల పట్ల యువత తొందరగా ఆకర్షితులు అవుతారని తద్వారా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసి జైలు పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. ఉజ్వలమైన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తూ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని అన్నారు. ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పిల్లల మానసిక స్థితి గతులపై దృష్టి సారించాలని, వారితో సన్నిహితంగా ఉంటూ సన్మార్గంలో ఉండేలా ప్రయత్నించాలని ఈ సందర్భంగా ఏసీపీ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి -మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 10 :** ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి,ఆదేశాల మేరకు మేడిపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి కి, ఆద్వర్యంలో మేడిపెల్లి మండల కేంద్రంలో మగ్రిపెల్లి లింగం గౌడ్, (16500), అర్మూరి సంజన, (15000), గోపు రాజు, (60000), పెద్దవేన్ని రాజేష్,(29000) రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ముఖ్యమంత్రి సహయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి,మేడిపెల్లి మండల అద్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డికి, అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్,మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య ,మండల యూత్ ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్, సీనియర్ నాయకులు గోపు రాజిరెడ్డి, వేములవాడ మధుకర్,తోట రాజేందర్, బొడ్డుపల్లి చందు, దుమాల ప్రవీణ్, కుందారపు వినోద్, సాల్మన్,అంతడుపుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# నారావారి పల్లెలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారి పల్లిలో రైతులకు సబ్సిడీ ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు అదేవిధంగా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయడానికి సబ్సిడీ ద్వారా రైతు సంఘాలకు డ్రోన్లు అందించారు ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినానికి జిల్లా మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడతలో మారో సారి రైతులకు సబ్సిడీ ద్వారా వేరుశనగ విత్తనాలు, మందులు పిచికారీలు చేయడానికి డ్రోన్ లను పంపిణీ కూటమి ప్రభుత్వం ద్వారా జరిగిందని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు అదే విధంగా చంద్రగిరి మండలానికి సుమారు 502 క్వింటాల్ వేరుశనగ విత్తనాలు మంజూరు రాష్ట్ర ప్రభుత్వం చేసినట్లు తెలిపారు క్వింటాల్ వేరుశనగ విత్తనాలు ధర 9600 రూపాయలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 3840, రైతుకు ఇచ్చే ధర 5760 రూపాయలు. రైతులకు 30 కేజీ వేరుశనగ విత్తనాలు ధర 2790 రూపాయలు... ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 1116 రూపాయలు... రైతుకు ఇచ్చే ధర 1674 రూపాయలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని అన్నారు రైతులు పడుతున్న సమస్యలు ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు చంద్రగిరి మండలంలో వ్యవసాయ యంత్రీకరణ పథకం ద్వారా రైతులకు 15 రకాల వ్యవసాయ పనిముట్లు మంజూరు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండ్లపహాడ్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**నేటి సాక్షి నల్లబెల్లి,జూన్ 10 :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఎన్నికైన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులుగా గోవిందు రంజిత్. గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా దుర్శెట్టి కుమార్ స్వామి. కెక్కెర్ల అశోక్.గ్రామ పార్టీ కార్యదర్శిగా పెంతల కుమార్ స్వామి. గ్రామ పార్టీ సహాయ కార్యదర్శిగా కల్లేపెల్లి బిక్షపతి. గ్రామ పార్టీ కోశాధికారి ఎండి కాజా.సలహాదారులు కార్యవర్గ సభ్యులుగా కర్డూరి శ్రీనివాస్, కొమ్ముురాజు మంజు, బొచ్చు రాజు, అనంతగిరి రాజు కూస కుమార్,కక్కర్ల రాంబాబు, అనుముల రాజు,ఎండి అమిత్ పాషా,సట్ల సతీష్, గన్నారం రవి, సంతపురి కిరణ్, మెరుగు సాంబయ్య,బోయిన్ శీను, కల్లేపెల్లి చిరంజీవి, ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అది శ్రీనివాస్ కు కేబినెట్‌లో చోటు కల్పించండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి..**



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మున్నూరు కాపు రుద్రంగి మండల అధ్యక్షుడు తూము జలపతి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి రాకపోవడం రుద్రంగి మండల ప్రజలతో పాటు వేములవాడ నియోజకవర్గ ప్రజలు తీవ్ర నిరాశ చెందారని అన్నారు. కాపు సామాజిక వర్గంలోని శాసనసభ ఎన్నికైన ఆది శ్రీనివాస్ మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. మరో మూడు మంత్రి పదవుల లోనైనా కాపు సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు. ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని 33 జిల్లాల్లో సమావేశాలు, ప్రెస్ మీట్ లు నిర్వహించి కాపు సామాజిక వర్గం నుండి బలంగా మా వాదనను వినిపిస్తామని తెలిపారు. త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో రాష్ట్రంలోనే ఎక్కువ జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ లో జరిగిన వేములవాడ నియోజకవర్గం సోషల్ మీడియా సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా గెలవడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ల పాత్ర మరువలేనిదనీ తెలిపారు..అనాడు పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం పై ,దొరల పాలనకు చరమ గీతం పడండి అని చెప్పిన సందేశాన్ని గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరికీ చెరవేసింది సోషల్ మీడియా వారియర్స్ అని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతున్న సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు సోషల్ మీడియా వారియర్స్ చెరవేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీలు తెరిస్తే బిఆర్ఎస్ పార్టీ దుబాయ్ కేంద్రంగా వాట్స్ అప్ యూనివర్సిటీలను తెరిచి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఏప్పటికప్పుడు తిప్పికొట్టాలని పేర్కొన్నారు.కష్టపడ్డవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు..దానికి నిదర్శనమే సోషల్ మీడియా వారియర్స్ గా ఉన్న వారికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లుగా నియమించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జ మల్లేష్, జిల్లా కోకన్వీనర్ కనికరపు రాకేష్, వేములవాడ పట్టణ కన్వీనర్ ఎర్ర శ్రావణ్, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అన్ని మండలాల కోఆర్డినేటర్లు, గ్రామ శాఖ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ: ( కోక్కుల వంశీ ) :** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో వేములవాడ అర్బన్,రూరల్ మండలాల పరిదిలో అర్హులైన 72 మంది లబ్ధదారులకు 24 లక్షల 31 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం కేసులలో నిందితునికి జీవిత ఖైదు

**నేటి సాక్షి - రాయికల్ :** రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మైనర్ బాలికను నిందితుడు జైత భీమయ్య వయస్సు 66 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచార%శీ% చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద తేదీ 25-07-2019 రోజున రాయికల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.ఈ కేసును దర్యాప్తు చేసిన డిఎస్పి వెంకటరామణ మరియు ఇన్స్పెక్టర్ రాజేష్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి మంగళవారం రోజున నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.17000 జరిమానా విధించారు.మరియు బాధిత మైనర్ బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం ప్రకటిస్తూ తీర్పునిచ్చారు.

**నేరం చేసిన వారు శిక్షను తప్పించుకోలేరు : ఎస్పీ**

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పీ.పీ రామకృష్ణ రావు, డిఎస్పి వెంకటరమణ , రూరల్ ఇన్స్పెక్టర్ రాజేష్,ఎస్.ఐ ఆరోగ్యం, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ మరియు కానిస్టేబుల్స్ రాజు, కిరణ్, శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# భూ కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి

- పోలేపాక కుమారస్వామి కుటుంబానికి న్యాయం చేయాలి
- బాధితుడికి ఏదైనా జరిగితే కబ్జాదారులదే బాధ్యత!
- జిల్లా కలెక్టర్,మంత్రి వేంటనే బాధితుడిని పరామర్శించాలి
- డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ఉర్సు ప్రాంతానికి చెందిన దళితుడైన పోలెపాక కుమారస్వామి భూమిని కబ్జా చేసి కులం పేరుతో దూషించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడానికి కారకులైన భూకబ్జాదారులు బండి కుమారస్వామి, పులి రంజిత్ రెడ్డి, తాళ్ల పద్మావతి కాలేజీ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం భూ కబ్జాదారుల ఆగడాలకు తట్టుకోలేక పెట్రోల్ పోసుకొని 80 శాతం కాలిన గాయాలతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలేపాక కుమారస్వామిని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడి భూమిని భూకబ్జాదారులు కబ్జా చేయడంతో పాటు ఆయనను కులం పేరుతో దూషించి చంపుతామని బెదిరించడంతో పాటు మానసికంగా వేధించడం వలన పోలేపాక కుమార స్వామి ఆత్మహత్య ప్రయత్నానికి పూనుకున్నాడని ఆయనకు ఏదైనా జరిగితే భూకబ్జాదాలలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి వెంటనే స్పందించి బాధితుడిని పరామర్శించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి దారి తీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, రావణ్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యం

## టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య

- ప్రశ్నార్థకంగా మారిన జర్నలిస్టుల ఐక్యత
- టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ.



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** దేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టుల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని, అందులోనూ జర్నలిస్టుల ఐక్యత ప్రశ్నార్థకంగా మారుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవో సమావేశ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలు అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ అశోక్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య, తాటికొండ కృష్ణ మాట్లాడుతూ గత టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిందని గుర్తు చేశారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల కోసం ఎన్నో



పోరాటాలు చేశామని తెలిపారు. గతంలో పనిచేసిన, ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది జర్నలిస్టులు పాతిక, 30 సంవత్సరాలకు పైగా పని చేసినా నేటికీ ఇందిరమ్మ ఇండ్లు గాని, ఇండ్ల స్థలాలు గాని కేటాయించకపోవడం అన్యాయమన్నారు. సామాన్యులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా జర్నలిస్టులపై అధికార, విపక్ష నాయకులు దాడులకు పాల్పడటం విచారకరమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోరే జర్నలిస్టు మిత్రులు వారి కుటుంబాల యోగక్షేమాలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ముందిండి నడిపించిన జర్నలిస్టులకు గత సీఎం కేసీఆర్ ఏమాత్రం న్యాయం చేయలేకపోయారని ఘాటుగా విమర్శించారు. జర్నలిస్టులంతా పారదర్శకంగా, నీతి నిజాయితీగా ప్రజా సమస్యలపై గలమెత్తుతూ సామాన్యులకు న్యాయం చేసే విధంగా కథనాలను ప్రచురించాలని ఈ సందర్భంగా సూచించారు. జర్నలిస్టులను ఆయా సంస్థలు గుర్తించి వార్త కథనాలు రాయించుకుంటూ ఇచ్చే గుర్తింపు కార్డులను అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల కాల పరిమితి అయిపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పొడిగించడం దారుణమని, ఇప్పటికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డులను, రైల్వే పాసుల రాయితీని వెంటనే జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రెస్ అకాడమీ జర్నలిస్టులను విచ్ఛిన్నం చేయకుండా, వివక్ష చూపకుండా ప్రతి జర్నలిస్టుకు శిక్షణ, నైపుణ్య తరగతులు నిర్వహించాలని వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా,నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అందుకోసం స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని అక్రిడేషన్ కార్డుల కంటే వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉందని, ఈ జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా సమస్యలపై పోరాడి సాధించుకోవాలని గుర్తు చేశారు. గత 30 ఏళ్ల క్రితమే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పడి ఐక్యంగా ఉండి దాదాపు 50 మంది విలేకరులు ఇండ్ల స్థలాలు, ఇండ్లను సాధించుకున్నారని, ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నామని తెలిపారు. సుదీర్ఘ కాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్లో ఉంటున్నాయని వాటిపైన ఐక్యంగా పోరాడేందుకు కనీసం వందమంది కలిసి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఉమ్మడిగా ఉంటూ ఐక్యంగా సమస్యల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని కార్యాచరణ అమలు కోసం కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణం, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచందర్, సీనియర్ జర్నలిస్టులు రమేష్, పూరి సురేష్ శెట్టి, పత్రికల విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తదితరులు పాల్గొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్, వనపర్తి జిల్లా నూతన కార్యవర్గాన్ని మహాసభల సందర్భంగా రాష్ట్ర నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జూటూరు రాము నవతెలంగాణ, కార్యదర్శి గా అక్కల శ్రీనివాస్ గౌడ్ మెట్రో ఈవినింగ్, ఉపాధ్యక్షులుగా కే సురేందర్ గౌడ్ మాటీవీ, పెరుమళ్ళ వెంకటేశ్వర్లు సత్యవార్త , పొర్ల రవీందర్ గౌడ్ ఆంధ్రజ్యోతి, సహాయ కార్యదర్శులుగా చారగొండ బాబు ప్రజా సాక్షి, బక్కి బాబు నవతెలంగాణ, ఎన్ నాగభూషణం తెలుగు సత్తా, కోశాధికారిగా పి శ్రీనివాసులు సత్యవార్త , ఆర్గనైజేషన్ కార్యదర్శిగా పోతులపల్లి వెంకటేష్ మెట్రో ఈవినింగ్ , ఈసీ మెంబర్లుగా పెబ్బేటి రాము టీవీ 6, పోతుగంటి విష్ణు అభినయ, ఆత్మకూర్ గోపాల్ మెట్రో ఈవినింగ్ , గుంటి విష్ణువర్ధన్ రాజముద్ర , కే వెంకటేష్ నాయక్ సత్య వార్త , జి రవికుమార్ చారి ఉదయం, మన్మోహన్ నవతెలంగాణ , బాలకృష్ణ మెట్రో ఈవినింగ్, పెద్దిగారి రంజిత్ పీపుల్స్ మోటివేషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా పెద్దిగారి స్వామి సత్యవార్త, జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా పూరి సురేష్ శెట్టి మన తెలంగాణ, ఈనాడు రమేష్ వాయిస్ ఆఫ్ వర్డ్స్, చిన్న పత్రికల అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ గా వి అశోక్ కుమార్ సత్యవార్త లను జిల్లా మహాసభ ఎన్నుకుంది.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఉన్నత పదవులు దక్కుతాయి

## టీ. పీ. సీ. సీ. నూతన ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను సన్మానించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య కు ఇటీవల ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ కమిటీలను ప్రకటించారు అందులో భాగంగా నందిమల్ల యాదయ్యకు కాంగ్రెస్ పార్టీ టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు, నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నందిమల్ల యాదయ్య ముదిరాజ్ కు సూచించారు. అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, శ్రీరంగాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు నందిమల్ల రాము, అబ్దుల్లా, సహదేవుడు, బాలరాజ్ , భాస్కర్, ద్వార పోగు విజయ్ , ఎల్ల స్వామి, విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# ఇంకా ఎంత మందికి నరకం చూపుతారు..?

- నాతో వున్న వాళ్లందరికీ నరకం చూపుతున్నారు
- ఘట్టమనేని శ్రీనివాస్ స్క్రిప్ట్‌నే 'సిట్' అమలు చేస్తోంది
- తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు కోర్టుల్లో నిలబడవు
- తప్పు చేసిన పోలీసులపై హైకోర్టులో హెబియస్ కార్పస్
- మీడియా సమావేశంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** 'అక్రమ కేసుల్లో చెవిరెడ్డిని అరెస్టు చేయడం కోసం.. ఎంత మందిని వేధిస్తారు.. ఇంకా ఎంత మందికి నరకం చూపిస్తారు..? మీకు నచ్చినట్టు తప్పుడు స్టేట్‌మెంట్‌లు రికార్డు చేసుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తారా..? నాతో వున్న వాళ్లను చిత్రవధకు గురిచేస్తున్నారు.. సిట్ కార్యాలయంలో కాకుండా ఒక రహస్య ప్రదేశంలో వాళ్లను విచారించడం ఏమిటి..? మీరు చెప్పినట్టు వినకుంటే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా..? అక్కడ అంతా ఘట్టమనేని శ్రీనివాస్ స్క్రిప్ట్‌ను అమలుచేస్తున్నారు.. మీరు చేసే ఈ పాపం వెంటాడుతూ భవిష్యత్తులో ఎవ్వరినీ వదలదు అన్న విషయం గుర్తుపెట్టుకోండి. తప్పుడు కేసులు, అక్రమ అరె-స్టులు మీకు తాత్కాలిక ఆనందాన్ని ఇవ్వవచ్చు.. కోర్టుల్లో నిలబడవు అన్న నిజం గుర్తుపెట్టుకోవాలి.. అక్రమంగా ఎత్తుకెళ్లి నరకం చూపించే పోలీసులపై బాధితుల కుటుంబీకులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్లు వేస్తున్నారు.. అరెస్టులకు నేను సిద్ధం.. జైలుకు వెళ్లడానికి సిద్ధంగానే వున్నా.. మళ్లీ చెబుతున్నా మీరు రావడానికి ఇబ్బంది అయితే చెప్పండి.. నేనే సిట్ కార్యాలయం ముందు ఓ గది తీసుకుని అక్కడే వుంటా..” అంటూ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని ఆయన ఇంటి వద్ద మంగళ వారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చెవిరెడ్డిని అరెస్టు చేసి ఎవ్వరినో ఆనంద పరచడానికి అమాయకులను హింసించడం బాధకలగిస్తోందని, చేయని తప్పును చెవిరెడ్డి చేశారని చెప్పించడానికి సిట్ అధికారులు పడుతున్న తపన, తాపత్రయం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ఒక్కొక్కరి చేత ఒక్కొక్కరి పేరు చెప్పించుకుని తప్పుడు స్టేట్ మెంట్‌లు తయారు చేసుకోవడం సిట్ అధికారులు ఎంచుకున్న అక్రమ మార్గాన్ని కోర్టు ముందు చెప్పడానికి వారిచేత బాధించపడిన ప్రతి ఒక్కరు సిద్ధమవుతున్నారన్నారు. గతంలో చిత్తూరుకు ఎస్పీగా, టీటీడీలో సీవీఎస్‌వోగా, డీఐజీగా పనిచేసిన ఘట్టమనేని శ్రీనివాస్ స్క్రిప్ట్ ఇస్తే దానిని అమలు చేస్తూ అమాయకులకు టార్చర్ చూపిస్తున్నారని ఆరోపించారు. దేవుడు దగ్గర పనిచేసి వెళ్లిన ఆయన ఆ మార్గాన్ని ఎంచుకోవడం మంచిది కాదన్నారు. ఒక దశలో సిట్ కార్యాలయంలో జరుగుతున్న అన్యాయం నచ్చడం లేదని, అమాయకులను హింసించి వేరెవ్వరినో అరెస్టులు చేయడానికి రంగం సిద్ధం చేస్తుంటే వారికే నచ్చడం లేదన్నారు.

**నాతో వున్న వాళ్లను వేధించవద్దు..**

లిక్కర్ మాట చెబితేనే అసహ్యంచుకునే నన్ను అదే లిక్కర్ కేసులో ఇరికించాలని చూస్తున్నారని, దానికి నేను సిద్ధంగానే వున్నానని చెబుతున్నా సరే.. నాతో వున్న వాళ్లను వేధించడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులతో ఆందోళన చెందుతున్న బాధితుల కుటుంబ సభ్యులు న్యాయ స్థానాలను



ఆశ్రయించి తప్పు చేసిన పోలీసులు, అధికారులపై హెబియస్ కార్పస్ వేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు తనకు గన్‌మెన్‌లుగా పనిచేసిన గిరి, మదన్‌లను విచారించారని, ఆ తరువాత తనతో సఖ్యత వుండే వెంకటేష్ నాయుడు కుటుంబీకులను చిత్రవధ చేశారని, ఇప్పుడు మూడు రోజుల క్రితం బాలాజీతో పాటు మరో ఇద్దరిని తీసుకువెళ్లి అక్రమంగా నిర్బంధించి రహస్య ప్రదేశంలో వారిని కొడుతున్నారన్నారు. చెవిరెడ్డిపై తప్పుడు కేసులో సాక్షులుగా తయారు చేసిన స్టేట్‌మెంట్‌లలో సంతకాలు పెట్టాలని, వీడియో రికార్డుల కోసం వారిచ్చిన స్క్రిప్ట చదవాలని నరకం చూపుతున్నారన్నారు. ఒక్క చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేయడానికి ఇలా ఎంత మందికి నరకం చూపుతారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా అక్రమంగా వ్యవహరించే సిట్ అధికారులు, పోలీసు అధికారులు అందరూ న్యాయస్థానంలో దోషులుగా నిలబడే రోజు ఒకటి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు.

# వెనుకబడిన పిల్లలను గుర్తించి చదువు చెప్పాలి

**వేసవి చదువుల పంట ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి**

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు కేటి దొడ్డి మండలాలు మొత్తం కలిసి 80 మంది యువతి యువకులతో 57 సమ్మర్ రెమిడీయల్ సెంటర్స్ నడిపించినటువంటి యూత్ ను మంగళవారం కేటి దొడ్డి మండలంలో రైతు వేదిక లో యూత్ కు అభినందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ : 45 రోజులు సమ్మర్ రెమిడీయల్ సెంటర్స్ ను నడిపించినటువంటి యూత్ ను అభినందించారు అనంతం సమ్మర్ రెమిడీయల్ సెంటర్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థులకు పాఠాలు బోధించి వాళ్లను చైతన్యవంతులు చేయడానికి కృషి చేసినటువంటి యూత్ ను అభినందిస్తున్నాను అని కొనియాడారు అదేవిధంగా ఇలానే రాబోయే రోజుల్లో పిల్లలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు అలాగే యూత్ ముఖ్యంగా చదువులో వెనుకబడిన



పిల్లలను గుర్తించి ప్రేమతో దగ్గరగా పిలుచుకొని సాయంత్రం పూట ట్యూషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించుకొని గ్రామాలలో ఉన్న యూత్ ప్రతి ఒక్కరు చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వాళ్లకు చదువు చెప్పాలని కోరారు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరావు గట్టు మండల ఎంఈఓ నల్ల రెడ్డి నందిన్నె జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ సి ఆర్ పి ఎఫ్ కన్వీనర్ యుగంధర్ వీరన్న కృష్ణ రవి భీమేష్ మదర్స్ కన్వీనర్ సావిత్రి గీత యువతీ యువకులు పాల్గొన్నారు భోజనం తాత గాజులపాడు రాఘవేంద్ర రెడ్డి

# వంట ఏజెన్సీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్న భోజనం వంట ఏజెన్సీల వారికి మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు శిక్షణ శిబిరంలో ముఖ్యంగా మధ్యాహ్న భోజనం ఎలా చేయాలి, మరియు దానికి సంబంధించిన విషయాల గురించి స్థానిక మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ముఖ్యమైన విషయాలు వివరించారు ప్రతి పాఠశాలలో వంట శుభ్రంగా చేయాలి. సోమవారం నుండి శనివారం వరకు ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారము వంటలు చేయాలి. ఎటువంటి బకాయిలు లేకుండా డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుంది అప్పటికప్పుడు ఫ్రెష్ గా ఉండే కూరలు, ఆకుకూరలు ఉండాలి. హెచ్ఎం లకు మరియు వంటవారికి మెనూ ప్రకారం చేయాలని మేం గురించి చదివి వినిపించడం జరిగింది. అలాగే వంట వారికి సంబంధించిన అంశాల గురించి వంటవారిని పాఠశాల వారీగా మీరు ఏమేమి వండుతున్నారు, రోజువారిగా వంట ఏజెన్సీలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే MDM మెనూ ప్రతి ఒక్క పాఠశాల గోడలపై ఉండాలని, వాటిని పెయింట్తో రాయించాలని తెలిపారు, ఇప్పుడు వంటకు సంబంధించిన డబ్బులు ప్రభుత్వం వారు గ్రీన్ ఛానల్ ద్వారా ఏజెన్సీల అకౌంట్లోకి వేయబడుతున్నది. కావున మీరు వంటలు సరిగ్గా చేసి ఎటువంటి నీలచారు వంటలు వండకుండా



విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినకుండా వంటలు మంచిగా చేయాలని వంట ఏజెన్సీల వారికి చెప్పడం జరిగింది. మధ్యాహ్న భోజనం గురించి ప్రభుత్వం వారు ఇచ్చిన మార్గదర్శకాలను వారికి తెలియజేశారు అలాగే ప్రస్తుత గణాంకాల ప్రకారం పోషకాల గురించి కూడా మరియు పరిశుభ్రతతో కూడిన భోజనం తయారీ విధానాలను వివరించారు. ప్రతిరోజు ఎండిఎం యాప్ లో విద్యార్థులు నమోదు చేయాలని, వంటగది కం కిచెన్ స్టోరేజ్ నిర్మాణాలకు ప్రభుత్వం అందిస్తున్న వాటి గురించి కూడా తెలిపారు. ఆర్ బి ఎస్ కే స్కీం కింద విద్యార్థుల యొక్క ఆరోగ్య పరీక్షలు గురించి కూడా వివరించారు. ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు విద్యార్థులకు అందేటట్లు చూడాలని వివిధ నిర్వహణ వ్యవస్థల గురించి స్థానిక మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు వివరించారు అదేవిధంగా పాఠశాల స్థాయిలో ఆహార భద్రత కమిటీని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా మండల స్థాయి కమిటీలను గురించి కూడా వివరించడం జరిగింది. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వివిధ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ యుగంధర్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరికి.. పూర్ణకుంభతో అపూర్వ స్వాగతం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు
- పట్టు వస్త్రాలు సమర్పణ

**నేటి సాక్షి - జగిత్యాల (రాధారపు నర్సయ్య ) :** మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం సాయంత్రం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆలయానికి వచ్చిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్ల తనకు మంత్రి పదవి



లభించిందన్నారు. ఈ పదవి ద్వారా పేదల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నేటి సాక్షి ప్రతినిధి, చందుర్తి : ( సతీష్ ) :** చందుర్తి మండలకేంద్రలోని ప్రభుత్వ పాఠశాలలో 2011 %-% 2012 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా 13 సంవత్సరాల అనంతరం ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం. పాత మిత్రులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి పాదాభివందనాలు చేశారు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ... 13 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, వారి ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు.

## మ్యారేజ్ రిసెప్షన్ లో పాల్గొన్న...



**నేటి సాక్షి వరంగల్ జిల్లా జూన్ 10 :** వరంగల్ జిల్లా పల్లార్ గూడ వి ఆర్.ఎన్ తండ లో గుగులోతు భద్రమ్మ సములు కనిష్ట పుత్రుడు సారయ్య కోడలు రవీన నూతన దంపతుల మ్యారేజ్ రిసెప్షన్ లో పాల్గొన్న బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ముఖ్య నాయకులు చైతన్య డిగ్రీ కాలేజ్ సబ్ రిజిస్టర్ భూక్య మౌనిక మురళి భాస్కర్ భానుప్రియ రియన్ని మరియు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్ టీచర్ పోరిక సుజాత గులాబ్ సింగ్ పోరిక వనిత రవినాథ్ కోర్ర భారతి ధరమ్ సింగ్ కోర్ర విమల జట్ మాల్ నునావత్ మానస రవి చైతన్య రాథోడ్ అర్జున్ రాథోడ్ హాసిని రాథోడ్ విజయ్ దంపతులు భూక్య విజయ రాజు నాయక్ మరియు బంధుమిత్రులు అందరూ సారయ్య రవీన నూతన దంపతులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుని ఆశీస్సులు మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత తెలిపారు. మంగళవారం గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సులో అడిషనల్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామని అన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. గుంజపడుగు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

15 బుధవారం 11 జూన్ 2025






# వావ్! వాట్ ఏ 'అద్భుతం'!

## ప్రపంచంలోనే 'ఎత్తైన రైల్వే బ్రిడ్జి'గా 'గిన్నిస్ బుక్'లో స్థానం

- 17 ఏళ్ల శ్రమకు ఫలితమే 'చీనాబ్ బ్రిడ్జి'
- 'ఈఫిల్ టవర్' కన్నా ఎత్తైనదిగా గుర్తింపు
- 'భారతీయ టెక్నాలజీ..ఇంజనీర్ల 'ఉక్కు సంకల్పం' వల్ల నెరవేరిన 'కశ్మీరీల కల'
- ఇటీవలే ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించుకున్న 'ఎనిమిదో వింత'

**ప్రపంచంలో 'ఏడు వింతలు' కాదు.. ఇప్పుడు 'ఎనిమిది వింతలు' అని చెప్పుకోవచ్చు.! భారతమాత సిగలో మరో 'మణిహారం' వచ్చి చేరింది.!! ప్రపంచంలోనే 'ఎత్తైన రైల్వే బ్రిడ్జి'గా 'చీనాబ్ నది'పై రూ.43,000 కోట్లతో నిర్మించిన ఈ బ్రిడ్జి 'గిన్నిస్ బుక్' స్థానం సంపాదించుకుంది. ప్రతిష్టాత్మకంగా నిర్మించబడ్డ 'చీనాబ్ బ్రిడ్జి'పై 'నేటి సాక్షి' అందిస్తోన్న ప్రత్యేక కథనం..**

*- రాధారపు నర్సయ్య (నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో)*



## రూ.43,780 కోట్ల భారీ ప్రాజెక్ట్.!



భారత ప్రభుత్వం ప్రతిష్మాకంగా.. కాశ్మీర్‌లోని రియాసి జిల్లాలోని చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే ఆర్చ్ వంతెనను.. ఈ నిర్మాణ కాంట్రాక్టును భారతీయ కంపెనీలు ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,వీఎస్ఎల్ ఇండియా, దక్షిణ కొరియా కంపెనీ అల్ట్రా కన్‌స్ట్రక్షన్‌ల జాయింట్ వెంచర్ లు ఈ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ ను సగర్వంగా పూర్తి చేశారు.చీనాబ్ రైల్వే వంతెన ప్రత్యేకతలు రూ.43,780 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన రైల్ లింక్ లో భాగంగా చీనాబ్ వంతెన ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి నదీతీరం నుంచి 359 మీటర్ల ఎత్తులో, ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో ఉంది. రూ.43,780 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన యూఎస్ బీఆర్ ఎల్ ప్రాజెక్టులో 119 కిలోమీటర్ల మేర 36 సొరంగాలు, 943 వంతెనలు ఉన్నాయి. ఇది కశ్మీర్, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాల మధ్య అన్ని వాతావరణ పరిస్థితుల్లో రైలు కనెక్టివిటీని అందిస్తుంది.

### ఊహించగలరా.. వారి కష్టాన్ని!

అది..జమ్మూ కశ్మీర్ పర్వతాల్లో ఒక చిన్న పల్లె ప్రాంతం. ఊహించగలరా.? వారి కష్టాన్ని.! కానీ ఇక్కడే భారతదేశపు అత్యంత గొప్ప రైలు వంతెన నిర్మితమైందని ఎవరు ఊహించగలరు.? చీనాబ్ నదిపై నిర్మించబడిన ఈ వంతెన ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెనగా చరిత్రలోకి ఎక్కింది.ఈ నెల 6.న ప్రధాని నరేంద్ర మోదీ ఈ వంతెనను అధికారికంగా జాతికి అంకితం చేశారు. ఇది కేవలం ఓ వంతెన కాదు, ఇది దేశపు ఇంజనీరింగ్ ప్రతిభకు ప్రతీక. ఇది భారత అభివృద్ధికి చిహ్నం. ఇది భయాన్ని జయించిన ప్రజల శ్రమకు గౌరవ సూచకం.

### 2004 లో మొదలైన పనులు.!

ఈ వంతెన నిర్మాణం 2004లో మొదలైంది. మొదటి రోజుల్లోనే ఈ ప్రాజెక్ట్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఒకవైపు పర్వతాల మధ్య కఠిన పరిస్థితులు, మరోవైపు ఉగ్రవాద భయాలు, లోయ ప్రాంతంలో తీవ్ర వాతావరణ మార్పులు, ఇవన్నీ కలిసి పనులను ఏటా నిలిపేశాయి. మధ్యలో కొన్ని సంవత్సరాలు నిర్మాణం నిలిచిపోయింది కూడా. కానీ ఆగకుండా కృషి చేసిన ఇంజనీర్లు, కూలీలు మన సత్తాను చాటిచెప్పారు.

### 1300 మంది ఇంజినీర్లు.. 5000 మంది కార్మికులు

చిన్న మొత్తంగా మొదలైన ఈ ప్రాజెక్టు తరువాత పెద్దదైన రూపం దక్కింది. దాదాపు 17 సంవత్సరాలు పాటు వంతెన నిర్మాణం సాగింది. సుమారు 1,300 మంది ఇంజనీర్లు, 5,000 మందికి పైగా కార్మికులు, చలిలో, ఎండలో, వర్షంలో కష్టపడి పని చేశారు. ఈ కాలం మొత్తంలో 6,000 రోజులకు పైగా వంతెన నిర్మాణం కొనసాగింది. ఇది ప్రపంచంలో ఎక్కడైనా చూసినా అరుదైన ఘట్టమే!

## 17 ఏళ్ల 'ఉక్కు సంకల్పం'

ఉక్కు.. సిమెంట్ తో కూడిన నిర్మాణం కాదు.. వేలాది చేతుల శ్రమ.. వందలాది గుండెల ధైర్యం..సాహసంతో రూపుదిద్దుకున్న గర్వచిహ్నమది.! వర్షం.. మంచు..తుఫానుల మధ్య.. ఎడతెరిపిలేని చలిలో కదలని కొండల నడుమ..'చీనాబ్ నది'పై నిలబడిన ప్రపంచంలోనే ఎత్తైన రైలు వంతెన వెనుక ఉన్న కథ.. ఒక్కసారి తెలుసుకోవాల్సిందే.! ఈ వంతెనలో 20 ఏళ్ల పాటు అల్లుకున్న ప్రతి 'ఉక్కు బార్లో'నూ వున్నది కార్మికుల చెమట..ఇంజనీర్ల ఆత్మవిశ్వాసం.! మీరు రైలులో కూర్చుని చీనాబ్ నదిపై వెళ్లినప్పుడు..అది కొన్ని క్షణాల ఆకర్షణగా కనిపించవచ్చు. కానీ మీ కళ్లకు కనిపించని లోతుల్లో ఉన్నది.. రోజుకు పదివేల అడుగుల ఎత్తులో పని చేసిన కార్మికుల గాథ.! ఒక్కసారి వర్షం కురిసినప్పుడు..వంతెన పైభాగంలో నిలబడే కార్మికుడి మెడ మీద మంచు గడ్డకట్టేది.! ఎండలో ఉక్కు బార్లు కరిగిపోతున్నట్టు వేడెక్కేవి.! అయినా ఎవ్వరూ ఆగలేదు. ఎటువంటి భద్రతా హామీ లేని ప్రాంతంలో.. సైనిక క్షిపణుల పరిధిలో.. భూకంప ప్రమాదమున్న లోయల్లో.. పగటిపూట మెట్లెక్కి..రాత్రిపూట టెంట్లలో జీవించి పనిచేసిన వారి గాథ అది.!ఇది కేవలం ఒక వంతెన నిర్మాణం కాదు.. ఇది ఒక ప్రాణ యజ్ఞం.!! ప్రతి నిమిషం ముప్పుతో కూడిన క్షణం. ఆ వంతెనపై ఇప్పుడు మెరిసే ఒక్క బోల్ట్ వెనుకా ఓ జీవితం తళుక్కుమంటోంది. జమ్మూ కశ్మీర్ 'గగనచుంబి' పర్వతాల్లో 359 మీటర్ల ఎత్తులో 'చీనాబ్ వంతెన' నిర్మించడమంటే.. అది మామూలు పని కాదు. ఇది ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే విధంగా భారత కార్మికులు, ఇంజనీర్లు చేసిన ఘనత. ఇది వాస్తవానికి భారత్ శక్తికి నిలువెత్తు సాక్ష్యం.!!



### వారీ సంబరం..వెల కట్టలేనంత.!

చీనాబ్ రైల్వే బ్రిడ్జి, అంజి వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించడంతో కాశ్మీర్ వాసులతో పాటు పర్యాటకులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందాల కశ్మీర్ 'వందే భారత్' రైలులో కొత్త వంతెనలపై ప్రయాణం మరింత అద్భుతంగా ఉందని చెబుతున్నారు. ప్రధాని మోదీ తమ కలను నెరవేర్చారని తెలిపారు. పర్యాటకం మరింత వృద్ధి చెందుతుందని మరికొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### అంత ఎత్తులో.. ప్రాణాలు.!

ఈ వంతెన విషయానికి వస్తే.. దాని ఎత్తు 359 మీటర్లు – అంటే 'ఈఫిల్ టవర్' కంటే ఎక్కువ. నదిపై అంత ఎత్తులో రైలు వెళ్లగలగడం అంటే అది కేవలం ఓ నిర్మాణం కాదు, ఇదొక సాహసమే. దీని పొడవు సుమారు 1.3 కిలోమీటర్లు. దానిని 'స్టీల్ ఆర్చ్ బ్రిడ్జ్' శైలిలో నిర్మించారు. ప్రపంచ స్థాయిలో ఇదే అత్యంత ఎత్తైన రైలు వంతెనగా గుర్తింపు పొందింది.ఈ ప్రాజెక్ట్ కు మరింత విలువ చేకూర్చిందేమిటంటే.. ఇది భారత రక్షణ వ్యూహానికి కీలకంగా మారింది. ఎందుకంటే ఈ వంతెన కాశ్మీర్ లోయను మిగిలిన భారత్ తో నేరుగా కలుపుతుంది. దీంతో ఆర్మీరవాణా, సామాన్లు, యాత్రికుల రవాణా బాగా వేగవంతం కానుంది. దీనిపై ప్రయాణించాల్సిన రైలు త్వరలో ప్రారంభమవబోతోంది. ఇంత ఎత్తులో వంతెన నిర్మించడం చిన్న విషయం కాదు. ఇది భూకంప ప్రదేశం. నదిలో వరదలు, గాలుల వేగం కూడా ఎక్కువే. అటువంటి స్థితిలో వంతెన నిలబెట్టడం కోసం ఆధునిక సాంకేతికతను వినియోగించారు. 'బాంబ్ బ్లాస్ట్' తట్టుకునే విధంగా దీన్ని నిర్మించారు. దీనికి ప్రత్యేకమైనభద్రతా విధానాలు అమలు చేశారు.

### 2023 లో ట్రైల్ రన్.!

2023లో మొదటి ప్రయోగాత్మక రైలు ఈ వంతెనపై విజయవంతంగా పరిగెత్తింది. అది చూసి దేశం మొత్తం ఆశ్చర్యపోయింది. ఇప్పుడు 2025 జూన్ 6న, ప్రధాని మోదీ దీనిని అధికారికంగా దేశానికి అంకితం చేశారు. ఇది నూతన భారత్ శక్తికి ప్రతీక అని ఆయన చెప్పారు. దేశ అభివృద్ధి ఎలా సాగాలో ఇది ఓ ఉదాహరణ అని కూడా అన్నారు. ఇలాంటి వంతెనలు కేవలం ప్రయాణానికి ఉపయోగపడవు. ఇవి దేశానికి గర్వకారణం. ఇవి భయాన్ని జయించిన శక్తి గుర్తింపు. ఇవి సాధారణ కూలీ నుంచి అగ్రశ్రేణి ఇంజనీర్ వరకూ ప్రతి ఒక్కరి కలలకు జీవం పోసిన వేదిక. చలిలో వణికిపోయే పర్వతాల్లో.. అతి ఎత్తులలో.. రోజుకు గంటల తరబడి పనిచేసిన వారెందరో! వారి శ్రమకు నేడు ఫలితం దక్కింది.ఈ వంతెనపై రైలు పరిగెత్తే రోజు కశ్మీర్ లోయలో వెలుగు మొదలవుతుంది. టూరిజం పెరుగుతుంది. వాణిజ్యం పెరుగుతుంది. భద్రత బలపడుతుంది. ఇది ఓ ప్రాంతానికి కాదు, దేశానికి వెలుగు చల్లే వంతెన. చీనాబ్ రైలు వంతెన.. కేవలం వంతెన కాదు.. ఇది భారత ఇంజనీరింగ్ గొప్పతనం. ఇది మన దేశానికి స్ఫూర్తి. ఇది నేటి తరానికి గర్వకారణం అంటున్నారు.!

